జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ గురువారం 13 ఆగస్టు 2026 సంపుటి : 01 సంచిక :210 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 25 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ
# ఆమోదం



- రూ. 2,08,406 కోట్ల పెట్టుబడులు
- ప్రాజెక్టుల ద్వారా 21,627 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు
- గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరించాలని సీఎం ఆదేశం
- అనకాపల్లిలో రెన్యూ ఏపీ గ్రీన్ డేటా సెంటర్ రూ. 85,200 కోట్లు

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ. 2,08,406 కోట్ల విలువైన 25 ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 21,627 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించనున్నారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతాల ద్వారా అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలను విస్తరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అనకాపల్లిలో రెన్యూ ఏపీ గ్రీన్ - మిగతా3లో




## పార్లమెంట్‌లో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతా

- ప్రతిపక్షమే సభను అడ్డుకుంటోంది
- విపక్షాల ఆందోళనలపై స్పందించిన అమిత్ షా
- పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమే అంటూ వెల్లడి



## ప్రజా సమస్యలపై
# పోరాడతాం

- వైఎస్ జగన్ వ్యూహంతో వైఎస్సార్‌సీపీ
- డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా పేరుతో మెరిట్ అభ్యర్థులకు అన్యాయం
- డీఎస్సీ అక్రమాలపై ఆధారాలున్నా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు
- అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలకే
- ప్రజల సమస్యలు, ఉద్యోగుల ఇబ్బందులపై కూడా సమావేశాల్లో ప్రస్తావిస్తామని స్పష్టం

**తాడేపల్లి**

ప్రజా సమస్యలపై చట్టసభలో గళం విప్పాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చట్టసభ్యులకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో - మిగతా3లో




## పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

- 13 మందిపై 20వేల పేజీలతో ఢిల్లీ కోర్టులో సీబీఐ ఛార్జ్‌షీట్
- ఛార్జిషీటులో ఉన్నవి మీడియాలో బహిర్గతం కావడం ఆశ్చర్యకరమన్న కోర్టు
- బాధ్యతాయుతమైన మీడియా ఇలాంటి పనులు చేయకుండా ఉండాలని సూచన


## జమిలి ఎన్నికలపై కోవింద్ కృషి

- 'జమిలి ఎన్నికలపై కోవింద్ గొప్ప సూచనలు చేశారు'
- మాజీ రాష్ట్రపతి బయోగ్రఫీని ఆవిష్కరించిన మోదీ
- రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథను ఆవిష్కరించిన ప్రధాని మోదీ
- యువత రీల్స్, సోషల్ మీడియా కంటెంట్‌కే పరిమితం కావొద్దన్న మోదీ
- నచ్చిన వారి జీవిత చరిత్రలను చదవాలని సూచన




## స్థానిక సంస్థల ఎన్నికలకు
# సమాయత్తం

- సెప్టెంబర్ 3న ఫోటో ఎలక్ట్రోరల్ రోల్స్ ప్రకటన
- సెప్టెంబర్ మూడో తేదీన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయితీలలో ఫోటో ఎలక్ట్రోరల్ రోల్స్ ప్రకటన
- ఈ మేరకు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల సంఘం




**అమరావతి**

ఏపీలో సెప్టెంబర్ 3న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయితీల్లో ఫొటో ఎలక్ట్రోరల్ రోల్స్‌ను ప్రకటిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను ఎప్పుడు నిర్వహించినా సన్నద్ధంగా ఉండాలని ఆయా ఉన్నతాధికార్లను, జిల్లాల యంత్రాంగాలను ఎన్నికల సంఘం సమాయత్తం చేస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల కార్యదర్శుల స్థాయిలో ఒక విడత సమావేశం జరిగింది. ఆ తర్వాత పలు సమావేశాలను నిర్వహిస్తోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనిస్తూ పంచాయతీలు, మున్సిపాల్టీల్లో ఎన్నికల ప్రక్రియను ఎప్పుడు - మిగతా3లో



## నిరసనలు, నినాదాలతో సభ ప్రతిష్ఠను దెబ్బతీయొద్దు

- విపక్షాలకు ఓం బిర్లా హితవు
- ఆందోళన చేస్తున్న విపక్ష సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సూచన
- సభను సజావుగా నడిచేందుకు సహకరించాలని విజ్ఞప్తి

## మహిళలు, చిన్నారులపై
## నేరాల నియంత్రణకు
# పటిష్ట చర్యలు



- సైబర్ క్రైం, బ్లేడ్, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి
- సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాన్ని కట్టడి చేయాలి
- రాష్ట్రంలో శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

**అమరావతి**

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీస్ యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. సైబర్ క్రైమ్, బ్లేడ్, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని పోలీసులను ఆదేశించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ఫేక్ ప్రచారాన్ని కట్టడి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీఎం స్పష్టం చేశారు. అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్రంలో శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. డీజీపీ నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు రాష్ట్రవ్యాప్తంగా 1,650 మంది పోలీసు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. అలాగే రేంజ్ ఐజీలు, డీఐజీలు, జిల్లాల ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు వర్చువల్‌గా - మిగతా3లో

## 'ప్రహార్' వ్యూహం దశలవారీ అమలు

- ఉగ్రవాద కార్యకలాపాలు, తీవ్రవాదాన్ని నిరోధించడానికి, ఎదుర్కోవడానికి ఈ వ్యూహం
- రాజ్యసభలో కొందరు ఎంపీలు అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం



# జమిలి ఎన్నికలపై కోవింద్ కృషి

భారత మాజీ రాష్ట్రపతి రామ్?నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.



రాష్ట్రపతి పదవీకాలం పూర్తయిన తర్వాత కూడా రామ్‌నాథ్ కోవింద్ విశ్రాంతి తీసుకోలేదని మోదీ ప్రశంసించారు. 'వన్ నేషన్- వన్ ఎలక్షన్' వంటి కీలక అంశాలపై ఆయన ఇప్పటికీ పనిచేస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే విధానంపై అవగాహన పెంచేందుకు కోవింద్ కృషి చేస్తున్నారని మోదీ అన్నారు. ఈ అంశంపై పరిష్కారం కనుగొనగలిగితే భారత ప్రజాస్వామ్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. తన ఆత్మకథలో కోవింద్ మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్‌తో తన అనుభవాలను కూడా వివరించారని మోదీ తెలిపారు. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య ప్రయాణంలోని వివిధ కోణాలను అర్థం చేసుకోవడానికి ఇలాంటి అనుభవాలు ఉపయోగపడతాయని అన్నారు.

### 'రీల్స్ కాలంలో ఆత్మకథలు చదవాలి'

ప్రస్తుతం రీల్స్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం ఎక్కువగా ఉందని ప్రధాని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతిదానికీ షార్ట్‌కట్ వెతకడం సరికాదని యువతకు సూచించారు. రైల్వే స్టేషన్లలో కనిపించే 'షార్ట్‌కట్స్ విల్ కట్ యూ షార్ట్' అనే హెచ్చరికను గుర్తుచేస్తూ, జీవితంలోనూ సులభమైన దారుల కోసం వెతకడం వల్ల ఎదుగుదల పరిమితమవుతుందని యువతకు వివరించారు. ఎవరి జీవిత ప్రయాణం నచ్చినా వారి ఆత్మకథను చదవాలని కోరారు. జీవితంలో ఎదురైన సవాళ్లు, వైఫల్యాలు, విజయాల గురించి తెలుసుకోవడం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చని పేర్కొన్నారు. పుస్తక పఠనం యువత ఆలోచనా విధానాన్ని విస్తృతం చేస్తుందని సూచించారు.

### కోవింద్ నిరాడంబరతకు మోదీ ప్రశంస

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నిరాడంబరత, భారతీయ సాంస్కృతిక విలువల పట్ల ఆయనకున్న గౌరవాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రధానిగా తాను కోవింద్‌ను కలిసిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా ఉన్న సమయంలో ప్రోటోకాల్‌కు పరిమితం కాకుండా కోవింద్ తనతో ఆత్మీయంగా మాట్లాడేవారని మోదీ తెలిపారు. ప్రధానమంత్రి కారులో వెళ్లే సమయంలో ఆయన స్వయంగా కారు తలుపు వరకు వచ్చి వీడ్కోలు పలికేవారని గుర్తుచేశారు. అలా చేయవద్దని తాను పలుమార్లు చెప్పినా.. కోవింద్ తన నిరాడంబరతను మాత్రం విడిచిపెట్టలేదని అన్నారు.

# 'ప్రహార్' వ్యూహం దశలవారీ అమలు

భారతదేశపు మొట్టమొదటి సమగ్ర జాతీయ ఉగ్రవాద నిరోధక విధానం 'ప్రహార్' వ్యూహాన్ని దశలవారీగా, ప్రగతిశీల పద్ధతిలో అమలు చేయడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి కేంద్రం తెలిపింది. ఈ మేరకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) బుధవారం పార్లమెంటుకు చెప్పింది. ఉగ్రవాద కార్యకలాపాలు, తీవ్రవాదాన్ని నిరోధించడానికి, ఎదుర్కోవడానికి ఈ వ్యూహం ప్రభుత్వ, సమాజ సమగ్ర విధానాలతో ఒక జాతీయ ఉగ్రవాద నిరోధక ఫ్రేమ్?వర్క్?ను అందిస్తుందని వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23న ఆవిష్కరించిన ఈ 'ప్రహార్' వ్యూహం ఏడు ముఖ్యమైన అంశాలపై ఆధారపడి ఉందని కేంద్ర హోంశాఖ తెలిపింది. రాజ్యసభలో కొందరు ఎంపీలు అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి (వీశీూ) నిత్యానంద్ రాయ్ సమాధానమిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. భారత పౌరులు, ప్రయోజనాలను పరిరక్షించడానికి ఉగ్రవాద దాడులను నివారించడం, ఎదురయ్యే ముప్పునకు తగినట్లుగా, వేగంగా ప్రతిస్పందించడం, ప్రభుత్వ యంత్రాలను సమన్వయం చేయడానికి అంతర్గత సామర్థ్యాలను పెంపొందించడం, ముప్పులను తగ్గించేందుకు మానవ హక్కులు, 'చట్టబద్ధమైన పాలన' పాటించడం, తీవ్రవాద అనుకూల పరిస్థితులను తగ్గించడం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకారం, మొత్తం సమాజ భాగస్వామ్యం ద్వారా ఉగ్రవాద ప్రభావాల నుంచి త్వరగా కోలుకునేలా చేయడం ఉంటాయని అందులో పేర్కొన్నారు.




"ప్రహార్ ముఖ్యంగా ఏడు మూలస్తంభాల వ్యూహంపై నిర్మించిన సమగ్రమైన, నిఘా ఆధారిత క్రియాశీలక ఫ్రేమ్?వర్క్? ద్వారా అన్ని ఉగ్రవాద నిరోధక లక్ష్యాలను పరిష్కరిస్తుంది. ఇది మల్టీ ఏజెన్సీ సెంటర్ (మీూజ) ద్వారా రియల్ టైమ్? నిఘా సమాచార భాగస్వామ్యాన్ని అధికారికం చేయడం, కీలక మౌలిక సదుపాయాలను భద్రపరచడం, రాష్ట్ర ఏజెన్సీలు/పోలీసులు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (చీూ+) వంటి ప్రత్యేక కేంద్ర దళాల మధ్య వేగవంతమైన, సమన్వయంతో కూడిన కమాండ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది. ఫలితంగా భారతదేశాన్ని ప్రతిచర్యాత్మక భద్రతా వైఖరి నుంచి క్రియాశీలక సిద్ధాంతానికి మారుస్తుంది. 'ప్రహార్' అత్యాధునిక సాంకేతికతను అనుసంధానిస్తుంది. చట్టబద్ధ పాలన, మానవ హక్కులను కచ్చితంగా సమర్థిస్తుంది. ఉగ్రవాద వ్యవస్థ నిర్మూలనకు సమాజ సహకారంతో కూడిన తీవ్రవాద నిరోధక మాడ్యూళ్లను అమలు చేస్తుంది. ఇది క్రిప్టో వాలెట్‌లను గుర్తించడం, డార్క్ వెబ్ క్రౌడ్‌సోర్సింగ్‌ను అడ్డుకోవడం, కేంద్ర ఏజెన్సీల ద్వారా ఆస్తులను జప్తు చేసి ఉగ్రవాద నిధులను కూడా అడ్డుకుంటుంది. ఈ వ్యూహం ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ప్రమాణాలకు అనుగుణంగా ఉంది. సరిహద్దుల గుండా జరిగే ప్రభుత్వ-ప్రాయోజిత ఉగ్రవాద నిధుల నెట్‌వర్క్‌లను అడ్డుకోవడానికి అంతర్జాతీయ ఒప్పందాలను ఉపయోగిస్తుంది. 'ప్రహార్' వ్యూహాన్ని దశలవారీగా ప్రగతిశీల పద్ధతిలో అమలు చేయడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ విధానం తక్షణ సంస్థాగత, వ్యవస్థల ఏకీకరణకు ప్రాధాన్యం ఇస్తుంది. అదే సమయంలో బహుళ అంచెల పర్యవేక్షణ యంత్రాంగాల ఫ్రేమ్?వర్క్? ద్వారా పనితీరు ఫలితాలను క్షుణ్ణంగా అంచనా వేస్తుంది."

### ఎన్ఐఏ ఆధ్వర్యంలో వార్షిక 'ఉగ్రవాద వ్యతిరేక సదస్సు'

సాధారణ పర్యవేక్షణకు అదనంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఐఏ వార్షిక 'ఉగ్రవాద వ్యతిరేక సదస్సు నిర్వహించడం కూడా అటువంటి ఒక యంత్రాంగమేనని సహాయ మంత్రి నిత్యానంద రాయ్? తెలిపారు. ఇది చట్ట అమలు సంస్థలు, నిఘా సంస్థలు, భద్రతా దళాలు, విధాన రూపకర్తలు, న్యాయ నిపుణులు, ఉన్నతాధికారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి దేశ ఉగ్రవాద నిరోధక వ్యూహాన్ని సమీక్ష, బలోపేతానికి ఇది ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుందని మంత్రి వివరించారు.

# పార్లమెంట్‌లో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతా

పార్లమెంటులో విపక్షాల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. జులై 20న సీజేపీ ఇచ్చిన సంసద్ చలో పిలుపు సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దమనకాండను నిరసిస్తూ విపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభ కార్యక్రమాలను అడ్డుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన అమిత్‌షా ప్రతిపక్షాలు స్పీకర్ లేఖ రాస్తే చర్చకు సిద్ధమన్నారు. పార్లమెంటు నిబంధనల మేరకు చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. అందువల్ల సభలో చర్చ జరగాలా? లేక రచ్చ చేయాలా? అనేది ప్రతిపక్షాలే తేల్చుకోవాలని అమిత్ షా సూచించారు.

పార్లమెంట్ ఆవరణలో విలేకరులతో మాట్లాడిన అమిత్ షా, సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి తాను నిరంతరం పార్లమెంట్‌కు వస్తూ తన ఛాంబర్‌లోనే ఉంటున్నానని తెలిపారు. అయితే ప్రతిపక్షాలు ఉభయ సభలను సజావుగా సాగనివ్వకపోతే తాను సభలోకి వెళ్లి ఏం చేయగలనని ప్రశ్నించారు. నీట్ అంశంపై విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ప్రతి విషయంపైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తుచేశారు. చర్చకు ఒక సమయం నిర్ణయించాల్సి ఉందని, అందుకు ప్రతిపక్షాలు సిద్ధపడాలని అమిత్ షా అన్నారు.

"నేను వార్తా ఛానెళ్ల ద్వారా ప్రతిపక్షాలకు తెలియజేయాలనుకుంటున్నాను. మీరు (ప్రతిపక్షాలు) మధ్యాహ్నం 2గంటల లోపు స్పీకర్‌కు ఒక లేఖ రాసి ఇవ్వండి. మధ్యాహ్నం 3గంటల నుంచి చర్చను ప్రారంభిస్తాం. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నేను అన్ని విషయాలకు సంబంధించి సమాధానం ఇస్తాను. పార్లమెంటులో చర్చించడానికి కొన్ని నిర్దిష్టమైన నియమాలు, పద్ధతులు ఉన్నాయి. పైపైన చర్చ జరపటం సాధ్యంకాదు. బహుశా అది మీ(ప్రతిపక్షాల) పద్ధతి కావొచ్చు. కానీ పార్లమెంటరీ పద్ధతి మాత్రం అది కాదు. స్పీకర్ అనుమతిస్తే ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా రద్దు చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు నేను చర్చకు సిద్ధంగా ఉన్నాను."




### దీనిపై సుదీర్ఘంగా చర్చ జరగాలి

నీట్ పేపర్ లీక్ వంటి తీవ్రమైన అంశంపై కేవలం ఒక ప్రకటన చేయాలని కోరడం సరైన పార్లమెంటరీ విధానం కాదని అమిత్ షా అన్నారు. పార్లమెంట్‌లో ఇలాంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరగాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతిపక్షాలు స్పీకర్‌కు లేఖ ఇస్తే బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచే చర్చ ప్రారంభించేందుకు సిద్ధమని చెప్పారు. అవసరమైతే బుధవారం రాత్రి పొద్దుపోయే వరకు చర్చ కొనసాగించవచ్చని, గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నానని తెలిపారు. స్పీకర్ అనుమతిస్తే ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా వాయిదా వేసి చర్చ కొనసాగించడానికి అభ్యంతరం లేదన్నారు. చర్చ జరిగినంతసేపు తానే స్వయంగా సభలో కూర్చుంటానని అమిత్ షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశాన్ని నమోదు చేసుకుని, వాటన్నింటికీ సమాధానాలు ఇస్తానని తెలిపారు. తద్వారా నీట్ వివాదంపై దేశ ప్రజలకు పూర్తి స్పష్టత వస్తుందని అన్నారు. "చర్చలో పాల్గొనాలా లేక సభలో గందరగోళం సృష్టించాలా అనేది ప్రతిపక్షాలే నిర్ణయించుకోవాలి" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తీవ్రమైన అంశాలపై పార్లమెంటరీ నిబంధనలకు అనుగుణంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ప్రకటన చేయాలని డిమాండ్ చేయడం వల్ల సమస్యకు పరిష్కారం లభించదని పేర్కొన్నారు. నీట్ పరీక్షలో అవకతవకలు, ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలు, విద్యార్థుల ఆందోళనలు, నిరసనకారులపై పోలీసుల చర్యల అంశాలపై ప్రభుత్వం నుంచి సమాధానాలు కోరుతూ ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో ఆందోళన చేస్తున్నాయి. ఈ వ్యవహారం కారణంగా పార్లమెంట్ కార్యకలాపాలకు పలుమార్లు అంతరాయం ఏర్పడింది.


## పార్లమెంటులో అమిత్ షా ఉపన్యాసాలు వినడానికి ప్రతిపక్షం సిద్ధంగా లేదు

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్లమెంట్?లో అమిత్ షా ఇచ్చే ఉపన్యాసాలు వినడానికి ప్రతిపక్షాలు సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. జులై 20న జరిగిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయమని, కాల్పులు జరపమని ఆదేశాలు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. ఒకవేళ ఆ ఆదేశాలు ఇచ్చింది అమిత్ షానే అయితే, వెంటనే ఆయన హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా హోం మంత్రి సభలో కనిపించడం లేదని, సభను ఎదుర్కొనేందుకు ఆయనకు ధైర్యం లేదని ఆరోపించారు. బుధవారం పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. విద్యార్థులపై ఎవరు కాల్పులు జరిపారు మేకులు ఉన్న లాఠీలతో విద్యార్థులను కొట్టాలని ఎవరు ఆదేశించారు ఒక విద్యార్థి కంటి చూపు పోయేలా ఎవరు చేశారు విద్యార్థులపై కాల్పులు జరపమని అమిత్ షా ఆదేశించారా ఒకవేళ ఆయన అలా చేసి ఉంటే, అందుకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. అలా చేయకపోతే, ఆయన అసమర్థుడు కాబట్టి రాజీనామా చేయాలి."

ఇదిలా ఉండగా, విద్యార్థుల ఆందోళనలు సహా అన్నిఅంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అమిత్ షా ఇదివరకే తెలిపారు. సభను సాగనివ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు. ప్రతిపక్షాలు స్పీకర్ ఓంబిర్లాకు నోటీసు ఇస్తే చర్చకు సిద్ధమన్నారు. పార్లమెంటు నిబంధనల మేరకు చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోందని తెలిపారు. సభలో చర్చ జరగాలా? లేక రచ్చ చేయాలా? అనేది ప్రతిపక్షాలే తేల్చుకోవాలని అమిత్ షా సూచించారు.

మరోవైపు, అయోధ్య రామమందిర విరాళాల విషయంపై పార్లమెంట్?లో సమాధానం చెప్పడానికి ప్రభుత్వం నిరాకరిస్తోందని కాంగ్రెస్? ఎంపీ ప్రియాంక గాంధీ ఆరోపించారు. దాని రాష్ట్ర అంశంగా ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు రామాలయం అంశాన్ని వాడుకుని బీజేపీ రాజకీయంగా లాభం పొందిందని ధ్వజమెత్తారు. బుధవారం పార్లమెంటు ప్రాంగణంలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రామ మందిరాన్ని ప్రారంభించారు. ఆయన ఒక రాష్ట్రానికి కాదు, దేశానికి ప్రధానమంత్రి. దేశం నలుమూలల నుంచి ప్రజలు ప్రారంభోత్సవానికి వచ్చారు. ఎంతో మంది ప్రజలు రామాలయం కోసమని చెప్పడంతో పేద ప్రజలు విరాళాలు ఇచ్చారు.


## నిరసనలు, నినాదాలతో సభ ప్రతిష్ఠను దెబ్బతీయొద్దు'



నిరసనలు చేపట్టడం, నినాదాలు చేయడం ద్వారా లోక్‌సభ ప్రతిష్ఠను దెబ్బతీయడం సమంజసం కాదని లోక్?సభ స్పీకర్ ఓం బిర్లా హితవు పలికారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు పార్లమెంట్ వేదికగా ఉందని, సభ్యులు తమ అభిప్రాయాలను సభలో వ్యక్తం చేయాలని సూచించారు. ప్రతిపక్షం, అధికారపక్షం ఆలోచనలు, విధానాలు వేర్వేరుగా ఉండొచ్చని, కానీ దేశ ప్రజలు మాత్రం పార్లమెంట్ సజావుగా పనిచేయాలని కోరుకుంటున్నారని అన్నారు. బుధవారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే విపక్ష సభ్యులు తమ డిమాండ్లపై నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా వారిని ఉద్దేశించి మాట్లాడారు. సభను పనిచేయనివ్వాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం సమావేశాలు ప్రారంభమైన తర్వాత స్పీకర్ విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించారు. దీంతో పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో స్పీకర్ లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. దీంతో బుధవారం ప్రశ్నోత్తరాల సమయం మూడు నిమిషాలకంటే తక్కువ వ్యవధికే పరిమితమైంది. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రభుత్వాన్ని వివిధ అంశాలపై ప్రశ్నించి సమాధానాలు పొందాల్సి ఉండగా, నిరసనల కారణంగా ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. జులై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రోజూ ఏదొక అంశంపై ప్రతిపక్షం, ప్రభుత్వానికి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కరోజు కూడా ప్రశ్నోత్తరాల సమయం పూర్తిస్థాయిలో కొనసాగలేదు. ఇలా జరగడం ఇది 18వ రోజు.

## పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

నీట్- యూజీ పేపర్ లీక్ కేసులో సీబీఐ దాఖలు చేసిన అభియోగపత్రాన్ని దిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. 13 మంది నిందితులపై దర్యాప్తు సంస్థ సమర్పించిన ఛార్జ్‌షీట్‌ను ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అజయ్ గుప్తా పరిశీలించారు. పేపర్ లీక్‌లపై విచారణకు ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఇటీవలే సీబీఐ తుది ఛార్జ్ షీట్‌ను వేసింది. 13 మంది నిందితులపై 20వేల పేజీలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టం, 2024 కింద నిందితులపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. అభియోగాలపై గురువారం నుంచి వాదనలు వింటామని న్యాయస్థానం తెలిపింది. 360 మంది సాక్షులు, 422 డాక్యుమెంట్లు, 43 భౌతిక సాక్ష్యాలను అభియోగపత్రంలో పొందుపర్చినట్లు సీబీఐ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మీడియా ప్రచురిస్తున్న పేర్లలో కొందరు సాక్షులు మైనర్లు ఉండొచ్చని ఛార్జిషీటులోని కొన్ని భాగాలను పత్రికల్లో నిరంతరం ప్రచురిస్తున్నారని కోర్టుకు సీబీఐ తెలియజేసింది. అయితే, ఈ కేసులో సాక్షుల పేర్లను మీడియా ప్రచురించడంపై న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టులో ఇంకా చెప్పనివి, ప్రస్తుతం ఛార్జిషీటులో భాగంగా ఉన్నవి మీడియాలో బహిర్గతం కావడం ఆశ్చర్యకరమని కోర్టు పేర్కొంది. బాధ్యతాయుతమైన మీడియా ఇలాంటి పనులు చేయకుండా ఉండాలని సూచించింది.



### పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

ఇదిలా ఉండగా, పేపర్ లీక్ వ్యవహారంపై ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. పరీక్ష పత్రాల లీకేజీని అరికట్టడానికి, అలాగే లీకేజీ బాధ్యులకు త్వరితగతిన శిక్ష పడేలా చూసేందుకు ఈ ఫాస్ట్?ట్రాక్? కోర్టులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. కేసుల విచారణలో జాప్యం జరగకుండా, రోజువారీ ప్రాతిపదికన విచారణ జరిపేలా చర్యలు తీసుకోనున్నారు. అలాగే, 2 నుంచి 3 నెలల లోపే కేసుకు సంబంధించిన తీర్పులు ఇచ్చేలా ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పరీక్షల్లో అవకతవకలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'కు కూడా ఇటీవల లోక్‌సభ ఆమోదం లభించింది. ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త సవరణలు తీసుకొచ్చింది. దీని ప్రకారం, ఈ కేసులో దోషులుగా నిర్ధరణ అయితే, గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అలాగే, రూ.10కోట్ల వరకు భారీ జరిమానా విధిస్తారు.

### ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

ఇక, పేపర్ లీక్‌లను అరికట్టడానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లాగే, ప్రత్యేక టాస్క్? ఫోర్స్?ను ఏర్పాటు చేస్తున్నట్లు కూడా కేంద్ర ప్రభుత్వం ఇదివరకే తెలిపింది. పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు మోదీ ప్రకటించారు. ఇందుకోసం అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత భవిష్యత్తుకు హాని చేయాలని చూసేవారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని, యువత సంక్షేమమే తమ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రత్యేక టాస్క్?ఫోర్స్? కోసం ఏర్పాటు చేసిన కమిటీ, ప్రధానంగా పరీక్షల సంస్కరణలపై దృష్టి సారిస్తుంది. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఈ కమిటీలో నందన్ నీలేకనితో పాటు ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు అమృత్ లాల్ మీనా సభ్యులుగా ఉన్నారు.

## త్వరలోనే జంతర్ మంతర్ సీజన్- 2 ప్రారంభం

### సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే

విద్యార్థుల నిరసన తరహాలోనే మరో నిరసన కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఆయన 'జంతర్ మంతర్ సీజన్- 2'గా అభివర్ణించారు. దిల్లీలో తమ వాలంటీర్ల సమావేశం కోసం వేదికను వెతకడంలో సీజేపీ ఇబ్బందులు ఎదుర్కొందని తెలిపారు. చాలా మంది హాల్ యజమానులు పైస్థాయి నుంచి ఒత్తిడి ఉందని చెప్పి తమకు వేదికను ఇచ్చేందుకు నిరాకరించారని ఆరోపించారు. ఈ బెదిరింపుల వెనుక బీజేపీ హస్తం ఉందని విమర్శించారు. ఇటువంటి చర్యలు సీజేపీని ఏమాత్రం భయపెట్టలేవని స్పష్టం చేశారు. దిల్లీలో జరిగిన బహిరంగ సమావేశంలో ఈ మేరకు అభిజీత్ దీప్కే వ్యాఖ్యానించారు. "'జంతర్ మంతర్ సీజన్- 2' ఎప్పుడు మొదలవుతుందని చాలా మంది ఇన్‌స్టాగ్రామ్‌లో అడుగుతున్నారు. వారికి నేను చెప్పేది ఒక్కటే- 'జంతర్ మంతర్ సీజన్- 2' చాలా త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ రోజు దిల్లీలో మా వాలంటీర్ల సమావేశాన్ని నిర్వహించాలని అనుకున్నాం. దాని కోసం హాల్ వెతికినా ఎవరూ అద్దెకు ఇవ్వలేదు. చాలా మంది హాల్ యజమానులు పైస్థాయి నుంచి ఒత్తిడి ఉందని చెబుతున్నారు. చివరికి ఒక హాల్ దొరికింది. అయితే ఆ యజమానికి ఈ రోజు ఉదయం బెదిరింపులు వచ్చాయి. సీజేపీ సమావేశాన్ని ఇక్కడ జరగనిస్తే వారిని (హాల్ యజమానులను) తలకిందులుగా వేలాడదీస్తామని బెదిరించారు. ఈ బెదిరింపుల వెనుక బీజేపీ ఉంది. ఇదంతా బీజేపీయే చేస్తోంది. దేశంలోని యువతను చూసి కమలం పార్టీ భయపడుతోంది. ఆ పార్టీ నేతల మాటలు, చేతలు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఇలాంటి చర్యలతో మమ్మల్ని భయపెట్టవచ్చని వారు అనుకుంటే అది పొరపాటే. ఇటువంటి చర్యలకు మేం అస్సలు భయపడం. "

### బీజేపీపై ఫైర్

కమలం పార్టీపై దిల్లీ వేదికగా సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే మరోసారి ఘాటు విమర్శలు చేశారు. తాము పాఠశాలల బాగు గురించి మాట్లాడుతున్నందున గందరగోళం సృష్టించడానికి బయటి వ్యక్తులను ఇక్కడికి పంపారని ఆరోపించారు. బీజేపీకి విద్య విషయంలోనే సమస్య ఉందని మండిపడ్డారు. అసలు సీజేపీ సమావేశం వద్ద గందరగోళం సృష్టించడానికి వచ్చిన వ్యక్తి ఎవరో తమకు తెలియదన్నారు.

# సెప్టెంబర్ 1 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి





## గుజ్జుల ఈశ్వరయ్య

**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** దేశ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ, లౌకికవాదం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార యాత్ర ముగింపు సభ బద్వేలులో జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆగస్టు 6 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార యాత్ర నిర్వహించామని తెలిపారు. “సబ్ కా సాథ్ - సబ్ కా వికాస్” అంటూ అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతాంగ సంక్షోభం, విద్య-వైద్య సమస్యలు పెరుగుతున్నాయని విమర్శించారు. ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాల హామీ అమలు కాలేదని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో లక్షల ఉద్యోగాలు పోతున్నాయని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధరపై చట్టబద్ధ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం పూర్తి, కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు, రాయలసీమకు లక్ష కోట్లు, కడప జిల్లాకు 25 వేల కోట్ల ప్యాకేజీ కేటాయించాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, మతోన్మాదాన్ని ఖండిస్తూ, ప్రజా సమస్యలపై పోరాడేందుకు సెప్టెంబర్ 1న జరిగే “చలో ఢిల్లీ” కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నాయకులు నాగసుబ్బారెడ్డి, వీరశేఖర్, వెంకటశివ, ఇమ్మానుయేల్, పివి రమణ. బాలు తదితరులు పాల్గొన్నారు.

# 25 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

డేటా సెంటర్ రూ. 85,200 కోట్లు, విశాఖలో డేటా సెంటర్ హోల్డింగ్స్ ఇండియాకు రూ. 58,743 కోట్లు, ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్‌కు రూ. 31,387 కోట్ల కీలక పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం లభించింది.

గ్రీన్ అమ్మోనియా, లిథియం బ్యాటరీలు, రోబోటిక్స్ వంటి భవిష్యత్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడంపై పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డేటా సెంటర్లపై ఉన్న అపోహలను తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉత్తరాంధ్రలో ఏర్పాటు అవుతున్న డేటా సెంటర్లన్నింటికీ 3.5 టీఎంసీల నీరు సరిపోతుందని తెలిపారు. పారిశ్రామిక ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రాష్ట్ర ఎకోసిస్టమ్‌కు పరిశ్రమలు జోడిస్తున్న విలువను విశ్లేషించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**డిసెంబరులోగా పూర్తి చేయాలి**

రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న రక్షణ రంగ ప్రాజెక్టులు జాతికి గర్వకారణమని సీఎం స్పష్టం చేశారు. పుట్టపర్తి సమీపంలో డిఫెన్స్, హిందూపురం సమీపంలో ఏరోస్పేస్ ప్రాజెక్టులు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మూలపేట పోర్టు నిర్మాణాన్ని డిసెంబరులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. లాజిస్టిక్స్, ఆధునిక వేర్‌హౌసింగ్, కోల్డ్‌చైన్ ప్రాజెక్టులను సమన్వయం చేయాలని సూచించారు. రాయలసీమలో పండే ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు చేరేలా రోడ్, రైలు, పోర్టు కనెక్టివిటీని అభివృద్ధి చేయాలన్నారు. గత ఏడాది నుంచి కుదుర్చుకున్న పెట్టుబడి ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులు వేగంగా కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. సెప్టెంబరు నాటికి మిగిలిన 37 ఎంఎస్ఎంఈ పార్కులను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. దీంతో 175 నియోజకవర్గాల్లో పారిశ్రామికవాడలు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలని సూచించారు. వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని సీఎం నిర్దేశించారు. ఇప్పటివరకు జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల్లో 363 ప్రతిపాదనలకు రూ. 13.78 లక్షల కోట్ల పెట్టుబడులు ఆమోదం పొందగా, 10.86 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు.



**భారీగా పెట్టుబడులు**

20వ ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పరిశీలిస్తే, కర్నూలు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తిరుపతి, నెల్లూరు సహా పలు జిల్లాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయి. ముఖ్యంగా అనకాపల్లిలో రెన్యూ ఏపీ గ్రీన్ డేటా సెంటర్‌కు రూ. 85,200 కోట్లు, విశాఖలో డేటా సెంటర్ హోల్డింగ్స్ ఇండియాకు రూ. 58,743 కోట్లు, ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్‌కు రూ. 31,387 కోట్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు ఉన్నాయి. కాకినాడలో వారీ క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ రూ. 15 వేల కోట్లు, కర్నూలులో అగస్త్యా గ్రీన్ ఎనర్జీ రూ. 7,799 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనున్నాయి. కడప కొప్పర్తి క్లస్టర్‌లో ఏఐఎల్ డిక్సన్ రూ. 450 కోట్ల పెట్టుబడితో ఏకంగా 7 వేల మందికి ఉద్యోగాలు కల్పించనుంది. నెల్లూరు మనుబోలులో వీపీఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ. 500 కోట్లతో 2 వేల మందికి ఉపాధి కల్పించనుంది. ప్రిసోల్ ఆగ్రో ఇండస్ట్రీస్ రూ. 330 కోట్లకుపైగా పెట్టుబడితో 1,110 మందికి ఉద్యోగాలు ఇవ్వనుంది. మునోత్ లిథియం బ్యాటరీ, గ్రీన్ ఎనర్జీ, బయోగ్యాస్, డేటా సెంటర్లు, హోటల్స్, లాజిస్టిక్స్, ఆగ్రో, మైనింగ్ రంగాల్లోనూ పలు ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. మొత్తంగా ఈ 25 ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పెట్టుబడులతో పాటు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

# టీడీపీ గూటికి మేకపాటి ఫ్యామిలీ

**నెల్లూరు :** తెలుగుదేశం పార్టీలో మళ్లీ చేరికలు మొదలయ్యే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నేతలు టిడిపి తో పాటు కూటమి పార్టీల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే సరైన సమయం కోసం వేచి చూస్తూ వస్తోంది టీడీపీ. అవసరం అనుకున్న క్రమంలో ఒక్కో నేత చేరిక ఉండాలని భావించింది. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక బలమైన కుటుంబాన్ని టిడిపిలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు పూర్తయినట్లు సమాచారం. త్వరలో ఆ బలమైన ఫ్యామిలీ టిడిపిలోకి రావడం ఖాయం అని తేలిపోయింది. దానిపైనే పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. గత కొన్ని రోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో అంటి ముట్టనట్టుగా ఉంది మేకపాటి ఫ్యామిలీ. రాజకీయాలపై కాకుండా వ్యాపారాలపై ఎక్కువగా ఫోకస్ పెట్టింది. రాజకీయంగా మనసు మారింది అని ఆ ఫ్యామిలీ పై ఒక ప్రచారం ఉంది. అందుకు తగ్గట్టుగానే పరిస్థితులు ఉన్నాయి. ఆది నుంచి మేకపాటి ఫ్యామిలీ వ్యాపార రంగంలో స్థిరపడింది. కూటమి వచ్చిన తర్వాత ఆ ఫ్యామిలీ పై ఎటువంటి వివాదాలు కానీ కేసులు కానీ లేవు. వారి పని వారు చేసుకుంటున్నారు. కానీ వైసీపీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆవేదనతో ఉన్నారు మేకపాటి రాజమోహన్ రెడ్డి. ఈ క్రమంలోనే జగన్ చుట్టూ ఉన్న కోటరీ మారాలని.. జగన్ వైఖరిలో మార్పు రావాలని కామెంట్స్ చేశారు మేకపాటి. అప్పటినుంచి ఆయన పార్టీ మారుతారు అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. మధ్యలో ఆ ప్రచారానికి పడింది కానీ ఇప్పుడు మళ్లీ మొదలైంది. మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కి సన్నిహిత నేత. ఆ అభిమానంతోనే ఎంపీ పదవి విడిచిపెట్టి మరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్మోహన్ రెడ్డి సైతం ఎంతగానో అభిమానం చూపారు ఆ కుటుంబం పై. మేకపాటి గౌతం రెడ్డికి క్యాబినెట్ మంత్రి పదవి ఇచ్చారు. కానీ ఆయన అకాల



మరణం చెందారు. తర్వాత మేకపాటి విక్రమ్ రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు. అంతకుమించి ఏ అవకాశం ఇవ్వలేదు ఆ ఫ్యామిలీకి. మొన్నటి ఎన్నికల్లో నెల్లూరు నుంచి బలమైన నేతలు దూరం కావడంతో మేకపాటి రాజమోహన్ రెడ్డి తో పాటు ఆయన కుమారుడు విక్రమ్ రెడ్డికి టికెట్లు ఇచ్చారు. కానీ ఇద్దరూ ఓడిపోయారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నెల్లూరు జిల్లాలో పెద్దదిక్కుగా ఉన్న మేకపాటిని పెద్దగా పట్టించుకోలేదట జగన్. దానిపైనే అసంతృప్తిగా ఉన్న మేకపాటి మొన్న మధ్య జగన్ చుట్టూ ఉన్న కోటరి పై విమర్శలు చేశారు. అయినా సరే జగన్ పిలిచి మాట్లాడాక పోవడంతో పార్టీలో ఉండడం కంటే బయటకు వెళ్ళిపోవడమే మేలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో ఆయన టిడిపిలో చేరిక ఖాయమన్న ప్రచారం సాగుతోంది. రాజ్యసభ పదవితో పాటు నియోజకవర్గాల పునర్విభజన జరిగితే వారసులకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తామన్న హామీ తోనే ఆయన పార్టీ మారేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## బద్వేల్‌లో ఘనంగా టీడీపీ సీనియర్ నేత జీవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డులో గల చెన్నంపల్లి వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జీవీ సుబ్బారెడ్డికి కేక్ తినిపించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం వేడుకలకు విచ్చేసిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు భారీగా భోజన వసతి ఏర్పాటు చేశారు. జీవీ సుబ్బారెడ్డిపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ నాయకులు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కొరడా

**--14 మందిపై కేసులు..**

**--8 మందికి జైలు**




**కాకినాడ జిల్లా ఆగస్టు 12 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా కాకినాడ ట్రాఫిక్-1, ట్రాఫిక్-2 పోలీస్‌స్టేషన్ల పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 14 మందిపై కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎం కిషోర్‌కుమార్ పర్యవేక్షణలో ఈ తనిఖీలు జరిగాయని ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్ తెలిపారు. కేసులను కాకినాడ 3వ ప్రత్యేక జ్యుడీషియల్ రెండో తరగతి మేజిస్ట్రేట్ చింతా నాగేంద్రరావు విచారించి 8 మందికి జైలు శిక్ష, 6 మందికి రూ. 10 వేల చొప్పున మొత్తం రూ. 60 వేల జరిమానా విధించారు. 8 మందిలో ఒకరికి 5 రోజులు, ఒకరికి 3 రోజులు, ఒకరికి 2 రోజులు, ఐదుగురికి ఒక్కొక్కరికి ఒక రోజు చొప్పున జైలు విధించారని ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్ తెలిపారు.

## ఖరీఫ్ సీజన్లో కేసీ కెనాల్ కింద వరి సాగు చేయరాదు - ఏవో అమర్ నాథ్ రెడ్డి




**దువ్వూరు, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో బుధవారం ఏవో అమర్ నాథ్ రెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ సీజన్లో కేసీ కెనాల్ కింద వరి సాగు చేయరాదని ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని, ఖరీఫ్ కి నీరు అందించమని తెలియజేశారని. ఇప్పటికే సంబంధిత కేసీ కెనాల ఆయకట్టు డిఈ కూడా తెలియజేశారని. కావున రైతులందరూ గమనించి వరి సాగు చేయరాదని కొంతమంది రైతులు వరి సాగు చేయుటకు విత్తన ఒడ్లు తెచ్చుకొని నారుమడి కి సిద్ధమవుతున్నారని. కావున రైతుల అప్రమత్తమై ఖరీఫ్ సీజన్లో కేసీ కెనాల్ కింద వరి సాగు చేయరాదని తెలియజేశారు. బోర్ల కింద వరి సాగే చేసే రైతుల కూడా వర్షాభావ పరిస్థితుల వల్ల అరతడి పంటలు అయినా మినుము, పెసర, కంది, జొన్న పంటలను సాగు చేసుకోవాలని తెలియజేశారు. ప్రతి భూమి కలిగిన రైతు ఫార్మర్ ఐడి అనగా విశిష్ట సంఖ్య కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాలు అందాలన్నా మండల బీమా చేసుకోవాలా అన్న పంట ఉత్పత్తులు ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల అమ్మలన్నా ఈ ఫార్మర్ ఐడియా అనేది తప్పక ఉండాలని తెలియజేశారు. ఖరీఫ్లో సాగు చేసిన పంటలు తప్పకుండా ఈ క్రాప్ లో నమోదు చేసుకోవాలని అలా చేస్తేనే బీమా చేసుకున్న రైతులకు బీమా వర్తిస్తుందని తెలియజేశారు. వరి, మినుము జొన్న, పసుపు ఉల్లి కంది ఖరీఫ్ లో సాగు చేసిన పంటలకు ఆగస్టు 15వ తారీకు చివరి తేదీ పంటల బీమా నమోదు చేసుకునే దానికని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ ఉద్యాన సహాయకురాలు రైతులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి శిక్షణ ద్వారా చిన్నారుల్లో విజ్ఞాన జ్యోతి వెలిగించండి - ఎంఈఓ రమణయ్య

**రెండోవ రోజు శిక్షణ కార్యక్రమం**



**దువ్వూరు, ఆగస్టు 12 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ బుధవారం అంగన్వాడీ టీచర్లకు రెండోవ రోజు ‘జ్ఞాన జ్యోతి’ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ రమణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ, అంగన్వాడీ టీచర్లు వారు మాట్లాడుతూ చిన్నారుల ప్రాథమిక విద్య, భాషా వికాసం, మానసిక--శారీరక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శిక్షణలో అందించే ఆధునిక బోధనా పద్ధతులు, ఆటల ద్వారా అభ్యసనం, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను అంగన్వాడీ టీచర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న అంగన్వాడీ టీచర్లకు శిక్షణ బృందం ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ, ప్రాక్టికల్ కార్యకలాపాలు మరియు వినూత్న బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నారు. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే “జ్ఞానజ్యోతి” శిక్షణ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన “జ్ఞానజ్యోతి” అంగన్వాడీ టీచర్ల శిక్షణ కార్యక్రమని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్‌వైజర్లు సౌజన్య, కళావతి, వరలక్ష్మి, డిఆర్పిలు సుబ్బారెడ్డి, విజయభాస్కర్, రమేష్, మండలంలోని అంగన్వాడీ టీచర్లు హాజరయ్యారు.

# ప్రజల కళ్ళలో ఆనందం.. ఫిర్యాదు అందిన వెంటనే వీధిలైట్లు వేయించిన కమిషనర్ దివిజ సంపతి

**న్యూ కాలనీ వాటర్ ట్యాంక్ పనుల్లో వేగం.. కర్ణం గారి తోటలో రోడ్లు, డ్రైనేజీల ప్రక్షాళనకు శ్రీకారం.**

**గొల్లప్రోలులో జనసేన నేతలు, కమిషనర్ పర్యటన: వార్డు సమస్యలపై ఆకస్మిక సమరశంఖం!**







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు లో బుధవారం మున్సిపల్ కమిషనర్ దివిజ సంపత్తి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు వార్డ్ ఇన్చార్జులు సంయుక్తంగా విస్తృత పర్యటన చేపట్టారు. స్థానిక న్యూ కాలనీ, పర్యటించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ముందుగా న్యూ కాలనీలో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పనులను కమిషనర్ దివిజ సంపత్తి, జనసేన నేత మామిడాల సూరిబాబులు పరిశీలించారు. తాగునీటి ఎద్దడి రాకుండా ఈ పనులను ఎంతవరకు పూర్తి చేశారనే వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కర్ణం గారి తోట ఏరియాలోని పలు వీధుల్లో వారు పర్యటించారు. అక్కడ ఉన్న రోడ్ల పరిస్థితిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీలు పూడిక తీయకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోతోందని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని స్థానికులు వారి దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్, డ్రైనేజీలను నిరంతరం శుభ్రం చేయాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.పర్యటనలో భాగంగా కర్ణం గారి తోట నివాసితులు తమ వీధిలో లైట్లు వెలగడం లేదని, రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కమిషనర్ దివిజ సంపత్తి, సూరిబాబులకు వివరించారు. ప్రజల సమస్యపై కమిషనర్ తక్షణమే స్పందించారు. వెంటనే మున్సిపల్ విద్యుత్ విభాగానికి చెందిన సిబ్బందిని అక్కడికక్కడే ఫోన్ ద్వారా రప్పించారు. వీధిలైట్ల సమస్యను వెంటనే పరిష్కరించి, కొత్త లైట్లను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వీధి లైట్లు ఎక్కడైనా వెలగడం లేదని నాకు కంప్లైంట్ మరోసారి నా దృష్టికి వస్తే సహించేది లేదని వెంటనే విధులు నుండి తొలగిస్తామని హెచ్చరించారు.

**కమిషనర్ తక్షణ నిర్ణయం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ప్రజలతో ముఖాముఖి**

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, జనసేన పట్టణ అధ్యక్షుడు ప్రజలతో కాసేపు ముచ్చటించారు. వార్డుల్లో ఇంకా ఏవైనా తాగునీరు, పారిశుధ్యం, రహదారుల సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాథమిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు, స్థానిక సహకారంతో గొల్లప్రోలును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని జనసేన నేత మామిడాల సూరి బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పర్యటనలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, బస చిట్టిబాబు, బలిరెడ్డి గంగ బాబు, పర్ల రాజా, గరగ తాతాజీ, మొగిలి వీరబాబు అరిపి శీను, నందిపు రామ కృష్ణ, పిడక బాబురావు, రెడ్డి వీరస్వామి, బలిరెడ్డి నాని బాబు, ఆకుల లోవరాజు, పేకేటి సుబ్రహ్మణ్యం బస్సా కామరాజు,మొగిలి రాము పాల్గొన్నారు

## లక్ష్మీ కుబేర సుదర్శన హోమం కార్యక్రమానికి కంబాల రూ.లక్ష విరాళం....

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఆగస్టు 12:** తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అమావాస్య రోజు 1008 మంది మహిళలతో నిర్వహించే శ్రీ రుద్ర ఏకాదశి పూర్వక సహస్ర ఘటాభిషేకం, లక్ష్మీ కుబేర సుదర్శన హోమం కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు లక్ష రూపాయలు విరాళం అందించారు.ఆలయ కమిటీ సభ్యులు ఓకచర్ల కృష, ఏవి. రమణ, నండూరి సుబ్బారావు పెద్దిరెడ్డ శ్రీనివాస్, మధుల నాగేశ్వరావు, చెక్క వెంకటేశ్వరావు, ఎస్.ఎన్ రాజు లు సీతానగరం గ్రామంలోని బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమంలో ఉన్న కంబాల శ్రీనివాసరావు గారి వద్దకు వచ్చి, సహస్ర ఘటాభిషేకం, లక్ష్మీ కుబేర సుదర్శన హోమనికి సహకారం అందించాలని కోరారు స్పందించిన కంబాల శ్రీనివాస రావు గారు రూ. లక్ష విరాళం చెక్కును కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు..




## శిరీషాదేవి పర్యటనకు ఘన స్వాగతం.. కూనవరంలో కూటమి భారీ బైక్ ర్యాలీ




**కూనవరం: ఆగస్టు 12, ప్రజా జ్యోతి** రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి పర్యటన సందర్భంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు ఉదయం 9 గంటలకు జగ్గవరం క్రాస్‌రోడ్డు నుంచి కూనవరం వరకు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు.టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు ఒక్కొక్క బైక్‌తో సమయానికి జగ్గవరం క్రాస్‌రోడ్డుకు చేరుకోవాలని మండల కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. కూటమి ఐక్యతను చాటేలా భారీ సంఖ్యలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## జ్ఞానజ్యోతి శిక్షణతో చిన్నారులకు బంగారు భవిష్యత్తు

**సిడిపిఓ నరసమ్మ**

**అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం**



**హోళగుంద, ఆగస్టు 12, ప్రజా జ్యోతి న్యూస్ –** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న 'జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం' రెండో రోజుకు చేరుకుంది. బుధవారం నిర్వహించిన ఈ శిక్షణ తరగతులను సీడీపీఓ నరసమ్మ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా సి డి పి ఓ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల్లో పాఠశాల విద్యకు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించడం, వారిని తదుపరి విద్యా దశకు సిద్ధం చేయడంలో ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుంద ని పేర్కొన్నారు. శిక్షణ సాగుతున్న తీరుపై ఆమె తీవ్ర సంతృ ప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ విద్యార్థులకు అవసరమైన సులువైన అభ్యసన మెలకువలు, పునాది విద్యా నైపుణ్యాలు మరియు ఆధునిక బోధనా పద్ధతులపై ఈ కార్యక్రమంలో సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని మొత్తం రెండు విడతలుగా (స్పెల్స్) 11, 12, 13 మరియు 22, 24, 25 తేదీలలో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మా వతి, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ ధనుంజయ, చిన్నప్పరెడ్డి, శేఖరప్ప, సీఆర్‌పీ రేణుక లతో పాటు స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** రానున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించు కుని రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డీఆర్ఎం కార్యాలయం నుంచి ప్రారంభమై గాంధీ చౌక్, బస్‌స్టాండ్ మీదుగా గుంటకల్లు రైల్వే స్టేషన్ వరకు సాగింది. ఈ బైక్ ర్యాలీని డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) చంద్ర ఎస్. గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. గాంధీ చౌక్‌కు చేరుకున్న అనంత రం ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పిం చారు. అనంతరం ర్యాలీ గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ముగిసింది. ఈ కార్యక్రమం లో రైల్వేకు చెందిన వివిధ విభాగాల సిబ్బంది ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీ దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం శివ ప్రసాద్, డిఎస్సీ ఆకాష్ జశ్వంత్, ఆర్పిఎఫ్ ఎస్ఐ ఆనంద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేరంటాలమ్మ గుడి స్థల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి



**డోన్( ప్రజా జ్యోతి)ఆగస్టు 12** నంద్యాల జిల్లా డోన్ పట్టణ నందు బుధవారంసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుపీ సుంకయ్య మాట్లాడుతూ డోన్ పట్టణ శివారులోని పేరంటాలమ్మ గుడి దగ్గర స్థల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఈనెల 17న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య తెలిపారు స్థానిక సిపిఐ కార్యాలయంలో పేరంటాల మ్మ గుడి స్థల లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణ సమీపంలో పేరంటాలమ్మ గుడి దగ్గర 132 మంది లబ్ధిదారులకు స్థలాల పట్టాలు గత ప్రభుత్వాల హయాంలో అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక అప్పటి తహసిల్దారు పట్టాలు ఇవ్వడం జరిగిందని, అక్కడ పట్టాలు ఇచ్చినప్పటికీ ప్రజలకు సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రజలు అక్కడ నివాసం ఉండే పరిస్థితి అధికారులు కల్పించకపోవడంతో ప్రజలు పట్టణంలో అద్దె ఇళ్లలో ఉండడం జరుగుతుందని వేలకు వేలు అద్దెలు కట్టలేక పేద పట్టాల లబ్ధిదారులు ఇబ్బందుల గురవుతున్నారని వారికి వెంటనే గతంలో ఇచ్చిన పట్టాలని పునరుద్ధరించి అక్కడ ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన తర్వాత అప్పటి అధికారులు పట్టాలు మంజూరు చేశారని వాటిని మళ్లీ స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమైన చర్యని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈనెల 17వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ కార్యదర్శి మోటరా ముడు, సహాయ కార్యదర్శి ఎన్ కె రామమోహన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎం పుల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ అన్వర్ స్థల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

## ఎస్కేపి కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం



**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** స్థానిక కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో బుధవారం డా. ఎస్. అర్ .రంగనాథన్ జన్మదినా న్ని పురస్కరించు కొని జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని కళాశాల గ్రంథాలయ ఇన్చార్జ్ ఎస్ జహారుల్లా అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ లక్ష్మయ్య, మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గ్రంథాలయాని కి విచ్చేసి జ్ఞానాన్ని పెంపొందించు కోవాలని తద్వారా విజ్ఞా నవంతులు కావాలని ఆకాంక్షిం చారు. అలాగే ఈ కార్యక్రమం లో పాల్గొన్న చరిత్ర అధ్యాపకులు డా కే గోపి నాయక్ ప్రసంగిస్తూ రంగనాథన్ సేవలను కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లైబ్రరీ కు కేటాయించిన నూతన జిరాక్స్ మిషన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, తెలుగు అధ్యాపకులు ఎం పరమేష్ లైబ్రేరియన్ ఎం.మల్లేష్, రికార్డ్ అసిస్టెం ట్ దేవదానం పాల్గొనడం జరిగింది.

## పామిడి లో జోరుగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కె. ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 6వ వార్డు అధ్యక్షుడు కె. వెంకటేష్, గంప మల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు డి. నిరంజన్ కుమార్, మహబూబ్ బాషా, బాషా, మాజీ మైనారిటీ అధ్యక్షుడు కె. హుసేన్ పీరా తదితరులు పాల్గొని ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

## పేరంటాలమ్మ గుడి స్థల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి సిపిఐ

**డోన్( ప్రజా జ్యోతి)ఆగస్టు 12** నంద్యాల జిల్లా డోన్ పట్టణ నందు బుధవారంసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుపీ సుంకయ్య మాట్లాడుతూ డోన్ పట్టణ శివారులోని పేరంటాలమ్మ గుడి దగ్గర స్థల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఈనెల 17న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లుజిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య తెలిపారు స్థానిక సిపిఐ కార్యాలయంలో పేరంటాలమ్మ గుడి స్థల లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు సిపిఐ కార్యవర్గ సభ్యులుమాట్లాడుతూ డోన్ పట్టణ సమీపంలో పేరంటాలమ్మ గుడి దగ్గర 132 మంది లబ్ధిదారులకు స్థలాల పట్టాలు గత ప్రభుత్వాల హయాంలో అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక అప్పటి తహసిల్దారు పట్టాలు ఇవ్వడం జరిగిందని, అక్కడ పట్టాలు ఇచ్చినప్పటికీ ప్రజలకు సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రజలు అక్కడ నివాసం ఉండే పరిస్థితి అధికారులు కల్పించకపోవడంతో ప్రజలు పట్టణంలో అద్దె ఇళ్లలో ఉండడం జరుగుతుందని వేలకు వేలు అద్దెలు కట్టలేక పేద పట్టాల లబ్ధిదారులు ఇబ్బందుల గురవుతున్నారని వారికి వెంటనే గతంలో ఇచ్చిన పట్టాలని పునరుద్ధరించి అక్కడ ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన తర్వాత అప్పటి అధికారులు పట్టాలు మంజూరు చేశారని వాటిని మళ్లీ స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమైన చర్యని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈనెల 17వ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలోడోన్ పట్టణ కార్యదర్శి మోటరాముడు, సహాయ కార్యదర్శి ఎన్ కె రామమోహన్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎం పుల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ అన్వర్ స్థల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,



## విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి

**రైతు గంతుల ఆంజనేయ కుటుంబానికి 50 లక్షలు**
**రూపాయలు ఎక్స్ గ్రేషన్ ప్రభుత్వం ప్రకటించాలి**
**రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**
**వైస్సార్సీపీ రైతు విభాగం , సిపిఎం, సిపిఐ పార్టీలు డిమాండ్**



**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** మండలం లోని కసాపురం గ్రామంలో రైతు గంతుల ఆంజనేయలు పొలంలో గుంటుక పస్తు ప్రమాధుషత్తు విద్యుత్ తీగలు పడి మరణించటం జరిగింది. ఆ రైతు కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయలు ఎక్స్రేష న్ ప్రకటించాలని రైతు కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవా లని వైస్సార్సీపీ రైతు విభాగం, సిపిఎం, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోడ్డు పై బయటయించి ధర్నా చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రైతు విభాగం నియోజక వర్గం అధ్యక్షులు బాబు రావు యాదవ్, మండల అధ్యక్షులు బి.రాము, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రంగనాయకులు, యూత్ వింగ్నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసీత్,పంచాయతీ రాజ్ నియోజకవర్గం అధ్యక్షులు తిక్కస్వామి , సిపిఎం పార్టీ నాయకులు కసాపురం రమేష్ ,సూరి, వెంకీ,పార్టీ సీనియర్ నాయకులు గంతుల వెంకటరాముడు, మనోహర్, శీనా, మధు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి. రాము రాయల్, నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు మృతి ఘటనపై రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి

**కసాపురం గ్రామంలో విద్యుత్ తీగ తగిలి రైతు మృతి**
**ఎద్దుకు రూ.లక్ష, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏఐకేఎంఎస్ డిమాండ్**



**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామంలో విద్యుత్ తీగ తగిలి రైతు అంజనేయులు మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామాంజనే యులు మాట్లాడుతూ రైతు పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న సమయంలో విద్యుత్ తీగ తగిలి రైతు అంజనేయులు మృతి చెందడం జరిగిందని, ఈ ఘటనతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపో యారు. పేర్కొన్నారు. మృత రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల నష్టపరిహారం, ఘటనలో మృతి చెందిన ఎద్దుకు రూ.1 లక్ష పరిహారం అందించా లని డిమాండ్ చేశారు. అంతే కాకుండా బాధిత రైతు కుటుంబంలో ఒకరికి విద్యుత్ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబా నికి న్యాయం చేయాలని, అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామాంజనేయులు, మండల కార్యదర్శి జక్కన తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరంలో రెండోవ రోజు ఘనంగా జరిగిన బంగారు వరలక్ష్మి కానుక-4

**లక్కీడ్రాలో గెలిపొందిన 155 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టు చీరలు పంపిణీ చేసిన కంబాల దంపతులు**
**1600 మంది మహిళలకు పట్టు చీరలు పంపిణీ...**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతి నిధి) ఆగస్టు 12:** తూర్పుగోదావరి జిల్లా, రాజా నగరం నియోజకవర్గం, సీతా నగరం గ్రామంలోని జీ.వీ.కే ఫంక్షన్ హాల్ లో విశ్వహిం దూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ జగ్గంపేట నియోజక వర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యం లోమంగళవారం సాయం త్రం రెండోవ రోజు సీతాన గరం మండలానికి సంబం ధించి నిర్వహించిన, బంగా రు వరలక్ష్మి కానుక సీజన్-4 లక్కీడ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి మండలం గ్రామాల నుంచి భారీగా మహిళలు, తరలివచ్చి పాల్గొన్నారు. తొలిత కంబాల శ్రీనివాసరావు గారి దంపతులకు సీతానగరం గ్రామస్తులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు.

అనంతరం కంబాల శ్రీనివాసరావు గారు, శ్రీమతి పద్మావతి దేవి గంగారత్నం దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి, వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు.

అనంతరం వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన, కంబాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

అనంతరం నిర్వహించిన లక్కీడ్రాలో గెలిపోందిన 155 మంది మహిళలకు బంగారు రూపులు, పట్టుచీరలు, పసుపు, కుంకుమను కంబాల శ్రీనివాసరావు గారి దంపతులు ఉచితంగా పంపిణీ చేసారు.

అలాగే లక్కీడ్రాలో గెలిపోందని 1600 మంది మహిళలకు పట్టు చీరలు, పసుపు, కుంకుమ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో ఎటపాక టీడీపీ మండల కమిటీ సమావేశం

**సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం**
**పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగాలి**
**మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య పిలుపు**




**ఎటపాక, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం గుండాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సమావేశం బుధవారం ఘనంగా జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచనలతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి వల్లభనేని చందుల నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

**స్థానిక సమస్యలపై సమగ్ర చర్చ**

సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు తమ తమ పరిధిలోని ప్రజా సమస్యలను మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన పుల్లయ్య మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలోని ప్రతి సమస్యను ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు**

ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జిలు బాచినేని మల్లేశ్వరరావు, పాలడుగు నవీన్, రావి మాధవరావు, నలజాల శ్రీకాంత్‌పాటి, సంపత్, బాచినేని శ్రీకాంత్, చేకూరి రమేష్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు టేకుమల రూప, సొసైటీ డైరెక్టర్ రసాల నరసింహారావు, ముత్యం సురేష్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాస్, పేరాల వెంకన్న, ఉండేటి రమేష్, బూత్ ఇన్‌చార్జిలు లక్కమల్ల వెంకటేశ్వర్లు, పుట్టి వెంకట వాసుదేవరాయలు, పుట్టి వెంకట అప్పారావు, ముత్యం నరేష్‌గౌడ్, బానోత్ అశోక్, డేగల నరసింహారావు, రాయిపాటి అప్పారావు తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎటపాక కేజీబీవీలో 'పల్లె బాటలో ఈగల్' అవగాహన సదస్సు

**డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం**
**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**
**పోలీసు, ఈగల్ బృందం పిలుపు**

**ఎటపాక, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని ఎటపాక పోలీసులు, ఈగల్ బృందం ప్రతినిధులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలలో బుధవారం 'పల్లె బాటలో ఈగల్' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

**డ్రగ్స్ దుష్పరిణామాలపై చైతన్యం**

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను విద్యార్థినులకు వివరించారు. ఎన్‌డీపీఎస్ చట్టం వివరాలను తెలపడంతో పాటు, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తి రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

**ప్రత్యేక ఆపరేషన్లపై అవగాహన**




ఎటపాక కస్తూర్బ గాంధీ బాలికల కళాశాల, పాఠశాలలో "పల్లె బాటలో ఈగల్" అవగాహన కార్యక్రమం
మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు, NDPS చట్టం, ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ - 1972 పై విద్యార్థులకు అవగాహన

సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ చేపడుతున్న ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమాల ఉద్దేశాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఐజీపీ ఆకే రవికృష్ణ, ఈగల్ ఐజీపీ కె.ఎం. మహేశ్వరరాజు, జిల్లా ఎస్పీ జి. స్వరూపరాణిల ఉత్తర్వుల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎటపాక పోలీసు సిబ్బంది, ఈగల్ బృందం ప్రతినిధులు మరియు సుమారు 150 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# రెవిన్యూ హెచ్చరిక బోర్డులను సైతం లెక్కచేయని భూ బకాసురులు

**గోపవరం ఆగస్టు 12 ప్రజా జ్యోతి న్యూస్......** గోపవరం మండల పరిధిలో అధికార పార్టీ నేతల భూ కబ్జాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, రెవెన్యూ అధికారులు సైతం వారిచ్చిన మామూళ్ల మత్తులో తేలియాడుతూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, తక్షణమే రెవెన్యూ అధికారులు తమ మత్తును వదిలి రెవెన్యూ హెచ్చరిక బోర్డులను సైతం తొలగించిన భూఆక్రమణదారులపై కేసులు పెట్టి భూములను స్వాధీనం చేసుకోకపోతే పేదలందరినీ కూడగట్టి సర్వే నెంబరు 1557 లో గుడిసెలు వేయిస్తామని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ హెచ్చరించారు. బుధవారం ఉదయం తమ పార్టీ నాయకులతో కలిసి హెచ్చరిక బోర్డులను తొలగించిన ఆక్రమిత భూములను, కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, గోపవరం మండల రెవెన్యూ కార్యాలయం భూ కబ్జాదారులకు అత్తగారిల్లులా మారిందని, అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా తయారైందని, ఇక్కడ పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది తాము తొందరలో రిటైర్ కాబోతున్నాము ఇప్పుడు కాకపోతే మరి ఎప్పుడు సంపాదించుకోవాలి అంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ భూముల వివరాలను కబ్జాదారులకు అందిస్తూ, వాటిని ఎలా స్వాధీనం చేసుకోవాలో ఎప్పుడు పనులు చేయాలో చెబుతూ సలహాదారులుగా వ్యవహరిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఇవన్నీ ఉన్నత అధికారులకు తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తూ అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మొన్న ఎమ్మార్వో కార్యాలయం ఎదుట119/9ఎ , బి, నిన్న శ్రీనివాసపురం వద్ద 1848,1852 నేడు గోపవరం ఎమ్మార్వో ఆఫీస్ కు కూత వేటు దూరంలో సిద్ధమ్మ తల్లి పేరంటాల వద్ద 64,65 ఇలా ప్రతినిత్యం ఎక్కడో చోట ఆక్రమణల పరంపర కొనసాగుతున్నదని, వామపక్షాలు ప్రజా సంఘాలు ఆందోళన చేసినప్పుడు మాత్రం కంటి తుడుపు చర్యగా రెవిన్యూ హెచ్చరిక బోర్డులు వేస్తున్నారు తప్ప కబ్జాదారులపై ఇప్పటికి ఒక్క నోటీసు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, ఇది అదునుగా చూసుకొని రెవెన్యూ హెచ్చరిక బోర్డులను సైతం తొలగించి మేము అధికారంలో ఉన్నాం మమ్మల్ని ఎవడురా ఆపేది అంటూ బరితెగించి మరీ ఆక్రమణలకు పాల్పడుతూ దమ్ముంటే మమ్మల్ని ఆపండి అంటూ రెవిన్యూ అధికారులకు సైతం సవాలు విసురుతుంటే ఉన్నతాధికారులు సైతం ఎలాంటి చర్య తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏంటో వారు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గోపవరం మండల తాసిల్దార్ గారు తన అనారోగ్య రీత్యా బుధవారం శనివారం డయాలసిస్ కారణాలతో ఆఫీసుకు సాయంత్రం వస్తుండడాన్ని కొందరు రెవెన్యూ సిబ్బంది కబ్జాదారులకు చేరవేస్తుండటంతో అది అదునుగా చూసుకొని అత్యంత వేగంగా నిర్మాణాలు చేపడుతున్నారని. కావునా తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులను తొలగించిన ప్రభుత్వ స్థలాలను




స్వాధీనం చేసుకుని తిరిగి హెచ్చరిక బోర్డులు వేసి కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. అదే ఒక సామాన్య పేదవాడు బలహీనుడు చిన్నపాటి గుడిసె వేసుకుంటే హుటాహుటిన వచ్చి వారిని చావబాది గుడిసెలు పీకేసి కేసులు నమోదు చేసినంత ఉత్సాహం వీరి విషయంలో ఎందుకు చూపడం లేదని ఆయన ప్రశ్నించారు. తక్షణమే కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడకపోతే పేదలందరినీ కూడదీసి 1557 సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పి చంద్రమోహన్రాజు, జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య నియోజకవర్గ కమిటీ సభ్యులు రామరాజు, సంజీవ రాయుడు, జయరామరాజు, కే బాబు, నారాయణ, జయపాల్, చంద్రపాల్, మహబూబ్ బాషా, దైవాధీనం, చెన్నయ్య, నరసింహ, చిట్టిబాబు, శాంసన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కే పి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఇంటర్నేషనల్ యూత్ డే నిర్వహణ

**గుంతకల్లు ఆగస్టు 12 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో బుధవారం ఎస్ భార్గవి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కమ్ చైర్మన్, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ గుంతకల్లు, ఆదేశాల మేరకు, కళాశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మయ్య అధ్యక్షతన, కళాశాల రాజనీతి శాస్త్రం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యూత్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన, గుంతకల్లు అడ్వకేట్ బార్ అసోసియేషన్ సెక్రెటరీ బి. రమేష్, స్పోర్ట్ అండ్ కల్చరల్ సెక్రెటరీ బి.తిమ్మప్ప, వి. నాగరాజు సీనియర్ అడ్వకేట్ ప్రసంగిస్తూ, యువత చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండి మంచి నడవడికతో సమాజంలో సుఖవంతమైన జీవనాన్ని గడపాలని సూచించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, యాంటీ ర్యాగింగ్ చట్టం మరియు ఫోక్సో చట్టం గురించి వివరంగా తెలియజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల రాజనీతి




శాస్త్రం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు లీగల్ లీటరసీ కలిగి ఉండి అప్రమత్తతతో జీవనాన్ని కొనసాగించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు శ్రీమతి దేవి చైతన్య, చరిత్ర అధ్యాపకులు డా. కే గోపి నాయక్, అర్థశాస్త్ర అధ్యాపకులు డా. యం .మరీ స్వామి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# ఎటపాక కేజీబీవీలో 'పల్లె బాటలో ఈగల్' అవగాహన సదస్సు

**డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం**
**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి**
**పోలీసు, ఈగల్ బృందం పిలుపు**

**ఎటపాక, ఆగస్టు 12 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని ఎటపాక పోలీసులు, ఈగల్ బృందం ప్రతినిధులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, పాలిటెక్నికల్ కళాశాలలో బుధవారం 'పల్లె బాటలో ఈగల్' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.



ఎటపాక కస్తూర్బ గాంధీ బాలికల కళాశాల, పాఠశాలలో "పల్లె బాటలో ఈగల్" అవగాహన కార్యక్రమం
మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు, NDPS చట్టం, ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ - 1972 పై విద్యార్థులకు అవగాహన

**డ్రగ్స్ దుష్పరిణామాలపై చైతన్యం**

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను విద్యార్థినులకు వివరించారు. ఎన్‌డీపీఎస్ చట్టం వివరాలను తెలపడంతో పాటు, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తి రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

**ప్రత్యేక ఆపరేషన్లపై అవగాహన**

సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ చేపడుతున్న ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమాల ఉద్దేశాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఐజీపీ ఆకే రవికృష్ణ, ఈగల్ ఐజీపీ కె.ఎం. మహేశ్వరరాజు, జిల్లా ఎస్పీ జి. స్వరూపరాణిల ఉత్తర్వుల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎటపాక పోలీసు సిబ్బంది, ఈగల్ బృందం ప్రతినిధులు మరియు సుమారు 150 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు మున్సిపల్ సమరం





**: బీజేపీ ఆశావాహుల జాబితాపై కసరత్తు..**
**గెలుపే లక్ష్యంగా నేతల దిశానిర్దేశం**

**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మున్సిపల్ పరిధిలో ఎన్నికల వేడి ఒక్కసారిగా రాజుకుంది. స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. బుధవారం గొల్లప్రోలు పట్టణంలోని బీజేపీ కార్యాలయం వేదికగా రాజకీయ ప్రాధాన్యత కలిగిన కీలక సమావేశం జరిగింది. బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావాహుల దరఖాస్తులు, వారి పేర్ల జాబితాను పార్టీ ముఖ్య నేతలు నిశితంగా పరిశీలించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర, జిల్లా స్థాయి అగ్రనాయకత్వం భారీగా తరలివచ్చింది. కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జిల్లా ఇన్‌ఛార్జ్ ఆకుల శ్రీధర్, రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి తోట త్రిమూర్తులు రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్డుల వారీగా వచ్చిన దరఖాస్తులను, ఆయా అభ్యర్థుల సామాజిక సమీకరణాలు, స్థానిక బలాబలాలు, ప్రజల్లో ఉన్న ఆదరణను బట్టి నేతలు నిశితంగా పరిశీలించారు.

**20 వార్డులకు గాను 10 వార్డుల అభ్యర్థుల గుర్తింపు**

గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 20 వార్డులకు గాను, మొదటి విడతగా ప్రస్తుతం 10 వార్డుల్లో పోటీ చేసేందుకు బలంగా ఆసక్తి చూపుతున్న ఆశావాహుల వివరాలను సేకరించి, ప్రాథమిక జాబితాను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర నేతలు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పటిష్టమైన వడపోత తర్వాత సిద్ధం చేసిన ఈ స్క్రూటినీ నివేదికను తుది ఆమోదం కోసం త్వరలోనే బీజేపీ రాష్ట్ర కమిటీకి అందజేస్తామని హాజరైన కార్యకర్తలకు, నాయకులకు హామీ ఇచ్చారు. గొల్లప్రోలు మున్సిపల్ పీఠంపై బీజేపీ జెండా ఎగురవేయడమే పరమావధిగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్న ఈ సమీక్షా కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ మాల కొండయ్య, పార్టీ సీనియర్ నేతలు దాట్ల సూర్యనారాయణరాజు, రంబాల వెంకటేశ్వరరావు, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్‌ఏ గండి కొండలరావు ప్రత్యేకంగా పాల్గొన్నారు. అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గొల్లప్రోలు పట్టణ ఇన్‌ఛార్జ్ బుర్రె మురళీధరరావు, జిల్లా ఎలక్షన్ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఘంటసాల గోవింద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరమోహనరావు కీలక పాత్ర పోషించారు. వీరితో పాటు బీజేపీ మున్సిపల్ ఎన్నికల రేసులో ఉన్న నాయకులు కర్రి సత్యనారాయణ, పడాల శ్రీను, తంగెళ్ళ బాబురావు, చీపురు భాస్కరరావు, వియ్యపు రాములు, మహిళా నేతలు కాకి వరలక్ష్మి, ముదదా మార్తమ్మ, పట్టణ పరిధిలోని పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు. ఈ సమావేశంతో గొల్లప్రోలులో బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# నలుగురు ముద్దాయిలు అరెస్ట్

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,ఆగస్ట్ 12 :** కుక్కునూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ది.09.08.2026న వృద్ధ మహిళపై దాడి చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు నానుతాడును బలవంతంగా లాక్కొని పారిపోయిన సంఘటనకు సంబంధించి నమోదు చేసిన క్రైమ్ నెంబర్.76/2026 యూ ఎస్ 134,307 బిఎన్ఎస్ కేసులో నలుగురు ముద్దాయిలను కుక్కునూరు పోలీసులు అరెస్ట్ చేశారు.ఇందుకు ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం,కేసు దర్యాప్తులో భాగంగా,ది.12.08.2026న ఉదయం సుమారు 09.00 గంటలకు కుక్కునూరు మండలం వెంకటాపురం గ్రామంలోని తిమ్మంపేట అడ్డరోడ్డు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు పురుషులు మరియు ఒక మహిళను పోలీసులు గుర్తించారు.పోలీసులను చూసి వారు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వీరిపై జంగారెడ్డిగూడెం స్టేషన్ లో పలురకాల కేసులు ఉన్నట్టు ఎస్సై తెలిపారు.అరెస్టు అయిన వారిలోఁ1.షేక్ ఖాసిం భాషా జటాలు,(26) జంగారెడ్డిగూడెం. జంగారెడ్డిగూడెం పీఎస్ పరిధిలో 13 కేసులు,అందులో 1 హత్య కేసు,కొయ్యలగూడెం పీఎస్. పరిధిలో 2 కేసులు,నల్లజర్ల పీఎస్ పరిధిలో 1 కేసు,మొత్తం 17 కేసులు.2. వాసంశెట్టి రామచంద్ర పవన్ కుమార్ స్కైలాబ్, (19) జంగారెడ్డిగూడెం. జంగారెడ్డి గూడెం పీఎస్ పరిధిలో 9 కేసులు,అందులో 1 హత్య కేసు, కొయ్యలగూడెం పీఎస్. పరిధిలో 1 కేసు మొత్తం 10 కేసులు. 3. నలుబోలు లోకేష్,(27) జంగారెడ్డిగూడెం. జంగారెడ్డిగూడెం పీఎస్.పరిధిలో 3 కేసులు 4.పాయం రుతు,తండ్రి రాజారావు,భర్త షేక్ ఖాసిం, (26) కోయ,బుట్టా లక్ష్మీపురం గ్రామం, బూర్గంపహాడ్ మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,తెలంగాణ రాష్ట్రం.నేరం జరిగిన విధానం దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితులు టీఎస్ 03 ఈటి 4530 నంబరు గల తెలుపు రంగు మారుతి సుజుకి కారులో ప్రయాణిస్తూ, డబ్బుల అవసరం కారణంగా దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. కుక్కునూరు మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న వృద్ధ మహిళను గుర్తించి,కారును ఆపి ఆమెను అడ్డగించారు.ఈ కేసు క్రమంలో వీరిని అరెస్టు చేసి జంగారెడ్డిగూడెం కోర్టులో హాజరుపరిచారు.తదుపరి కేసు విచారణ జరుగుతుందని ఎస్సై రాజారెడ్డి తెలిపారు.




## సి రాయవరంలో గ్రావెల్ రోడ్డు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పనులకు శంకుస్థాపన

**రూ.3 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం**

**కాకినాడ జిల్లా ఆగస్టు 12 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం సిరాయవరం గ్రామంలో రూ.3 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనులకు మండల పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) శంకుస్థాపన చేశారు.స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో పేటలో గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఏలేశ్వరం మండలంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పలివెల వెంకటేష్,బొట్టా సురేష్,దేవర రాజబాబు,ఈపి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, ఆగస్ట్ 12 :** ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కుక్కునూరు మండలంలో ఘనంగా నిర్వహించారు.ఏఐఎస్ఎఫ్ కుక్కునూరు మండల కమీటీ అధ్యర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల కార్యదర్శి సారంగి.శౌర్య జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యారంగం లో నెలకొన్న సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాడాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ్,ప్రేమ చరణ్,సాయికిరణ్, యూజాఇఫ్,రామ్ చరణ్, వెంకన్నబాబు, రవీంద్ర, నాగచైతన్య,బిట్టు,సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య, ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా.శ్యామల,మైసాక్షి. వెంకటాచారి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, ఆగస్ట్ 12 :** కుక్కునూరు మండలంలో ఐదు స్కూళ్లకు విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సమాచార హక్కు చట్టం పరిరక్షణ వేదిక మరియు మానవ హక్కుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బేసిక్ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి గిరి భగవాన్ దాసు చేతుల మీదుగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని,ప్రతిరోజూ స్కూల్లో ఉపాధ్యాయులు చెప్పిన పాటాలను వింటూ చిన్నతనం నుండి మంచి అలవాట్లు చేసుకుంటూ చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని మీ వలన స్కూలుకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తూ ప్రయోజకులు కావాలని అందుకు చదివే ముఖ్య ఆయుధమని పిల్లలను ప్రోత్సహించడం జరిగినది.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ వేదిక పోలవరం నియోజకవర్గ అధ్యక్షుడు మోట ప్రకాష్ మాట్లాడుతూ,"ప్రతి చిన్నారి చేతిలో పుస్తకం ప్రతి విద్యార్థికి విద్య అందాలి" అనే లక్ష్యంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. చిన్నారుల చేతుల్లో పుస్తకం వారి భవిష్యత్తుకు బలమైన పునాది అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల జిల్లా కమిటీ అధ్యక్షుడు కోలపూడి వసంత కుమార్,జిల్లా కార్యదర్శి గంధం సుధాకర్ రావు,జిల్లా కోఆర్డినేటర్ బుయ్యని నాగేశ్వరరావు,ఆర్టిఐ కార్యకర్తలు వేణుగోపాల్,బుర్రి రంగారావు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన దిశ బిల్లు ను వెనక్కి తీసుకుని దిశ వ్యవస్థను కొనసాగించాలి.

**వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు**
**జోగాడ ఉమా మహేశ్వరరావు**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ఆగష్టు 12.** మహిళల రక్షణ కు జగన్ మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన దిశ వ్యవస్థ పటిష్టం గల నిబంధనలతో మహిళలకు భరోసా ఇవ్వటమే కాకుండా మహిళల నమ్మకం చూరగొన్న వ్యవస్థ అని ప్రభుత్వం రద్దు చేసిన దిశ బిల్లు ను వెనక్కి తీసుకుని దిశ వ్యవస్థ ను మరింత బలోపేతం చేసి కొనసాగించాలని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వర రావు డిమాండ్ చేశారు. దిశ వ్యవస్థ ఏర్పాటు అయిన తరువాత ప్రత్యేక మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు, 900 ద్విచక్ర వాహనాలు, 163 నాలుగు చక్రాల వాహనాలతో ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేసారన్నారు. ఈ దిశ వ్యవస్థ వల్లే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 2024 మే నాటికి మహిళలపై నేరాలు 27 శాతం తగ్గాయన్నారు. ఇది ఇలా ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వచ్చి 26 నెలలు అయినా ఈ ప్రభుత్వం లో ఏ ఒక్కరికి దిశ వ్యవస్థ గురించి ఊసే లేదన్నారు. అలాంటిది క్యాబినెట్ సమావేశం ఏర్పాటుచేసి బారతీయ న్యాయ సంహిత చట్టం ఉంది కదా ఇక దిశ బిల్లు అవసరం లేదంటూ...దిశ బిల్లును చంద్రబాబు రద్దు చేసారు మహిళలకు, చిన్నారలకు గొప్ప భద్రతా సేవలను అందించిన దిశ బిల్లు ను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయడం మహిళలలో వ్యతిరేకత ఏర్పాడింది.. మహిళలు ఎంతో నమ్మి దిశ యాఫ్ ను ఒక కోటి 51 లక్షల మంది డౌన్లోడ్ చేసుకున్నారన్నారు. మహిళల నమ్మకాన్ని గౌరవించి రద్దు చేసిన దిశ బిల్లు ను వెనక్కి తీసుకుని దిశ వ్యవస్థ ను మరింత బలోపేతం చేయాలని మహిళలు తరుపున వైస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదని అయన తెలిపారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం



**కూనవరం, ఆగస్టు 12: ప్రజా జ్యోతి** చదువు మధ్యలో నిలిపివేసిన అభ్యర్థులు తమ విద్యను కొనసాగించి పూర్తి చేసుకునేందుకు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కోర్సుల్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనవరం ప్రధానోపాధ్యాయులు సీహెచ్ అప్పారావు తెలిపారు.ఈ అవకాశాన్ని చదువు మధ్యలో మానేసిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులకు చివరి తేదీ సెప్టెంబర్ 15, 2026 అని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 7330984420 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# అన్నవరం దేవస్థానం కొండ ను ఆనుకుని ఉన్నటువంటి కొండపోడు భూములు రైతులను ఆదుకోవాలి





బి ఎస్ వి ప్రసాద్

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్** అన్నవరం దేవస్థానం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న దృశ్య ఇటీవల కాలం అనగా 2018 2019 సంవత్సరంలో గౌరవ శాసనసభ్యుల వరుపుల సుబ్బారావు మరియు జడ్పిటిసి జ్యోతుల నవీన్ వీరి ప్రోత్సాహంతో గిరి ప్రదక్షిణ రోడ్డు కు శ్రీకారం చుట్టి ఉన్నారు. అప్పటినుండి నేటి వరకు దేవస్థానం వారు రెవెన్యూ సహకారంతో సుమారు 308 ఎకరముల భూమిని దేవస్థానం అభివృద్ధి దృశ్య కొండపోలు తీసుకుని ఆ కొండపోడుల్లో సదరు వ్యవసాయం చేసుకుంటున్న జీడి మామిడి రైతులైనటువంటి దళితుల సుమారు 60 70 సంవత్సరాల నుండి అదే స్థలంలో వారు సాగు చేసుకుంటున్నారు. ఈ కొండపోడు వ్యవసాయంలో లబ్ధిదాలేనటువంటి వారికి గతంలో దేవస్థానం వీఆర్వో తులారం న్యాయం చేస్తాను అని మాయ మాటలు చెప్పి సుమారు 50 అడుగుల వెడల్పు గల గిరిప్రదక్షిణ రోడ్డు ఏర్పాటు చేశారు. కానీ భూమిని కోల్పోయిన కొండపోడు రైతులు మరియు దళితులు కు ఏ విధమైన సమాచారం ఇవ్వలేదు. వారు పెంచుకున్నటువంటి జీడి మరియు మామిడి మొక్కలు 30 నుండి 40 వరకు చెట్లను కోల్పోయి వాటిని ద్వారా వచ్చే ఆదాయం సంవత్సరానికి లక్ష రూపాయలు ఆదాయాన్ని కోల్పోయామని రైతులు వాపోతున్నారు. ఈ కొండ పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులు అందరూ వారి పూర్వీకులు ద్వారా సంక్రమించిన ఈ పోడు భూములను వారు సాగు చేసుకుంటూ కాలాన్ని వెలబుచ్చుతున్న నిరుపేద కుటుంబాలు ఈ కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కొండపోడు రైతులు మరియు దళితులు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నల్లం సూర్య చక్రధర్ రావు గారికి వినతి పత్రం ద్వారా వారికి న్యాయం చేయవలసిందిగా వినతి పత్రాన్ని అందించడం జరిగిందిఅ

# ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాల్సిందే !

**-విద్యాహక్కు చట్టం సవరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి.**

**-జిల్లా కలెక్టర్ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను రద్దు చేయాలని, అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విద్యా హక్కు చట్టం-2009 సెక్షన్ (23)1 సవరణకు కృషి చేయాలని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ, జిల్లా రెవెన్యూ అధికారి కె.మల్లికార్జునుడు కు విజ్ఞప్తి చేసింది. బుధవారం సాయంత్రం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కడపలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మల్లికార్జునుడు ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడు తూ ఉపాధ్యాయ నియమాలకాలకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం 2010లో విద్యాహక్కు చట్టాన్ని రూపొందించిందన్నారు. విద్యాహక్కు చట్టాన్ని ఆధారంగా తీసుకొని కేవలం ఉపాధ్యాయ నియమాకాలకే కాకుండా, పదోన్నతి పొందాలన్నా, సర్వీస్ లో కొనసాగాలన్నా టెట్ అర్హతను తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని తెలిపారు. ఈ తీర్పు ప్రకారం 2010 కి ముందు ఉద్యోగ నియామకం పొందిన ఉపాధ్యాయులు సైతం టెట్ పరిధిలోకి వచ్చారన్నారు. తీర్పును పునః పరిశీలించాలని ఉపాధ్యాయ సంఘాలు, పలు రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసినప్పటికీ సుప్రీంకోర్టు వాటిని తిరస్కరించడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. టెట్ ఉత్తీర్ణత సాధించకపోతే ఉద్యోగం నుండి తొలగించాలనే తీర్పు ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనలకు గురి చేస్తున్నదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ఆసరాగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం 20 నుండి 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులను తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించాలని నిబంధన విధించడం సహేతుకంగా లేదన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులలో అత్యధికులు 50 సంవత్సరాల వయసు పైబడిన వారేనని, ఒకవైపు విద్యా బోధన చేస్తూ, మరొకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, వయసు రీత్యా పలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ టెట్ పరీక్షకు సన్నద్ధం కావడం కష్టతరంగా ఉందని వారు పేర్కొన్నారు. దీంతోపాటు పరీక్షల్లో ఇస్తున్న ప్రశ్నల స్థాయి, నోటిఫికేషన్ లో పేర్కొన్న సిలబస్ కంటే పై స్థాయిలో ప్రశ్నలు ఉండటం, బోధించే సబ్జెక్టుతో సంబంధంలేని సిలబస్ వంటి విధానాలు ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. 5 సంవత్సరాల లోపు పదవీ విరమణ పొందే వారికి టెట్ నుండి మినహాయింపు ఇచ్చినప్పటికీ వారు పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణత సాధించాలని పేర్కొనడం ఆందోళన కలిగించే విషయమేనన్నారు. టెట్ ఉత్తీర్ణత సాధించలేకపోతే తమ భవిష్యత్తు ఏమవుతుందోనన్న తీవ్ర ఆందోళనతో ఉపాధ్యాయులు సతమతమవుతున్నారని వారు పేర్కొన్నారు. ఆందోళనతో కొనసాగుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆందోళనను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విద్యాహక్క చట్టం-2009 సెక్షన్ (23)1 చట్ట సవరణకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ, స్పెషల్ టెట్ లో అర్హత మార్కులను తగ్గించాలని, ఆఫ్ లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని, సబ్జెక్టు ఉపాధ్యాయులకు సంబంధిత సబ్జెక్టులోనే పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఆందోళనలపై ప్రభుత్వం స్పందించకపోతే యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలకు సన్నద్ధమవుతామని అందులో భాగంగానే ఆగస్టు 12వ తేదీ జిల్లా కలెక్టర్, డీఈవోలకు, ఆగస్టు 14వ తేదీ విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ కమిషనర్ లకు ప్రాతినిధ్యం చేయడంతో పాటు ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు జి.గోపీనాథ్, ఎస్.ఎజాస్ అహ్మద్, జె.వి.సుబ్బారెడ్డి, ఎ.వీరనారాయణ, ఆడిట్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎం.ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రామకేశవ, ఎం.సూర్య కుమార్, వి.లక్ష్మీనారాయణ, ఎస్.శివశంకర్, ఎ.చెన్నయ్య, ఎన్.మధుసూదన్, ఎస్.శివకుమార్ రాజు, ఎం.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# వార్తలో నిజమే విశ్వసనీయత



**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వార్త ఎంత వేగంగా ప్రజలకు చేరిందన్నదే కాదు. అది ఎంతవరకు వాస్తవమన్నదే మీడియా విశ్వసనీయతకు ప్రామాణికమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అన్నారు. వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సమాజాన్ని మేల్కొలిపేలా సృజనాత్మకతతో కథనాలు ఉండాలని సూచించారు.భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో విజయవాడ ఆధ్వర్యంలో బాపట్ల సాయిరాం గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన వార్తాలాప్, మీడియా వర్క్‌షాప్ కు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజాప్రయోజన అంశాలకు ప్రాధాన్యమిస్తూ పారదర్శకత, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో జర్నలిస్టులు పనిచేయాలన్నారు. వార్తా కథనాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు సమాజంలో సానుకూల మార్పుకు మీడియా దోహదపడాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను కూడా అభివృద్ధి, ప్రజా చైతన్యానికి ఉపయోగించుకోవాలన్నారు.వార్త రాసే ముందు వాస్తవ నిర్ధారణ కీలకమని సమాచార, పౌర సంబంధాల శాఖ ఓఎస్‌డీ డాక్టర్ అనిత అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన లేకుండా, స్పష్టమైన వివరాలు తెలుసుకోకుండా వార్తలను ప్రచురిస్తే పొరపాట్లు జరిగే అవకాశం ఉందన్నారు. వేగం కంటే వార్తలోని నాణ్యత, విశ్వసనీయతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి వార్త వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటి, అందులోని వాస్తవాలేమిటి అనే అంశాలను పరిశీలించుకోవాల న్నారు.పీఐబీ రాష్ట్ర సంచాలకులు జి.సురేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా కీలకమైన బాధ్యతను నిర్వహిస్తోంద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, అభివృద్ధి కార్యక్ర మాలపై అధికారిక సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మీడియా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయం, పర్యాటక రంగం వంటి ప్రజలకు నేరుగా ఉపయోగపడే అంశాలపై మరింత అవగాహన కల్పించే కథనాలు రావాల్సిన అవసరం ఉందన్నారు.వృత్తి నైపుణ్యాలను నిరంతరం పెంచుకోవడంలో భాగంగానే ఇటువంటి శిక్షణ కార్యక్రమాలునిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా ప్రెస్‌మీట్లు నిర్వహించిన జిల్లాల జాబితాలో ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం శివకృష్ణ, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి పి.వెంకట్రమణ, ఆర్డీవో ఏ.హరికుమార్, సాంబశివరావు, పీఐబీ అధికారులు, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన : మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కంబదూరు ఆగస్టు 12:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రానికి చెందిన వైసీపీ కార్యకర్త బేల్దారి హనుమంత రాయుడు తల్లి భేల్దారి వెంకటరమణప్ప సతీ మణి జూల శకుంతలమ్మ వృద్ధాప్య, కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గత రాత్రి మరణించారు.విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ, పీఏసీ సభ్యులు, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పీడీ తలారి రంగయ్య, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు బుధవారం వైసిపి కార్యకర్త బేల్దారి హనుమంత రాయుడు ఇంటి వద్దకు చేరుకుని వారి తల్లి భౌతిక కాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె పవిత్రమైన ఆత్మ కు శాంతి చేకూరాలని,శోకసంద్రంలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారికి మనోధైర్యం ప్రసాదించాలని ఆయన దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షులు డాక్టర్ బొమ్మయ్య,బూతు స్థాయి విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప,రైతు విభాగం కార్యదర్శి గాజుల రామాంజనేయులు,ఆర్టిఐ విభాగం కన్వీనర్ కిరణ్, మైనార్టీ విభాగం కన్వీనర్ దాదు, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ల సూరి, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప,మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వెంకటేశులు, నారప్ప,బాగేపల్లి చంద్ర, ఓంటా రెడ్డిపల్లి వెంకటేశు లు, బేల్దారి రామకృష్ణ, కావేటి రమేష్, బేల్దారి రమేష్ కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## అంకిత భావంతో పనిచేసినప్పుడే ఉద్యోగులకు మంచి పేరు వస్తుంది.

డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 12 (ప్రజా జ్యోతి)** ఉద్యోగులు అంకితభావంతో పనిచేసినప్పుడే ఉద్యోగులకు మంచి పేరు, ప్రమోషన్లు వస్తాయని, డిప్యూటీ డిఎంహెచ్వో మల్లేష్ అన్నారు. బద్వేల్ మండలంలోని, తొట్టిగారి పల్లెలో బుధవారం ఏఎన్ఎం నుండి సూపర్వైజర్లుగా ప్రమోషన్ పొందిన లక్ష్మీదేవి లక్ష్మీనరసమ్మ బదిలీ అయిన గంగాదేవిని డిప్యూటీ డిఎంహెచ్వో, తొట్టిగారిపల్లి వైద్యాధికారి రాజేష్ కుమార్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, వైద్య సిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, సన్మానం పొందిన ఉద్యోగులు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ప్రజల వద్దకే వైద్యం అందుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వం మంచి సౌకర్యాలు కల్పిస్తుందని, వారు ప్రైవేట్ ఆసుపత్రులకు పోకుండా, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉద్యోగు లు కష్టపడి పని చేస్తే వారికి ప్రభుత్వం ప్రమోషన్లను కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్రనగర్ వైద్యాధికారి శ్రీనివాసులు, కోటవీధి వైద్యాధికారి శశిధర్ రెడ్డి ,గోపవరం వైద్య అధికారులు మురళి మల్లేశ్వర్ రెడ్డి, సిహెచ్ఓ చంద్రావతి, సూపర్వైజర్ సులోచన, హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు, శ్రీరామయ్య , సిహెచ్వోలు, ఏఎన్ఎంలు ,ఆశాలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పథకాన్ని తక్షణమే పునః ప్రారంభించాలి.

కాకినాడ జిల్లా

ప్రత్తిపాడు నియోజకవర్గ



**ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ఖాళీ ప్లేటులో విద్యార్థులు నిరసన. ఆకలితో ఎలా చదువుకోవాలి విద్యార్థుల ఆవేదన.అన్నవరం: అన్నవరం సత్యదేవ జూనియర్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పునః ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ ఎఫ్ ఐ ) శంఖవరం మండల కమిటీ ఆధ్వర్యంలో కళాశాల వద్ద నుండి టోల్ గేటు వద్ద వరకు ర్యాలీ గా వచ్చి కాళీ ప్లేట్ల తో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్ కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు సుమారు 40 గ్రామాల నుంచి వచ్చి జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్నారని అటువంటి కళాశాలలో భోజనం చేసే పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రారంభించి తక్షణమే నిలుపదల చేయడం దుర్మార్గం అన్నారు. ఎవరో ఒకరు ఇచ్చారనే ఫిర్యాదుని చూపించి పేద పిల్లలను ఆకలితో ఉంచుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఇతర దేవస్థానం తమ అధీనంలో ఉన్న విద్యాసంస్థలకు మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేస్తున్న అన్నవరం లాంటి పెద్ద దేవస్థానం పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయడానికి ఎందుకు మీనమీసాలు మేలవేస్తుందని అన్నారు. తక్షణమే సత్యదేవ జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి సుమారు ఉదయం మొదటి బస్సుకు గ్రామీణ ప్రాంతాల నుంచి రావడంతో ఇంటి దగ్గర వంట వంట ఒక కళాశాలకు వస్తా ఉంటే కళాశాలలో విద్యార్థులు భోజనం చేయకుండా మంచినీళ్లతో ఆకలితో ఉండే పరిస్థితి వస్తుందని కావున అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి అన్నవరం సత్యదేవ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని త్వరితగతిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శంఖవరం మండల కార్యదర్శి ఏసు బాబు, మండల నాయకులు రామకృష్ణ, కళాశాల కమిటీ అధ్యక్షులు లోహిత, కార్యదర్శి శివ కళాశాల కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే లక్ష్యం

- ప్రతీ ఒక్క కార్మికుడు లేబర్ కార్డును కలిగి ఉండాలి
- కార్మికులకు ప్రభుత్వ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు
- కనకదుర్గా లేబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లేబర్ కార్డుల నమోదు , పంపిణీ కార్యక్రమం




**హైదరాబాద్ , ప్రజాజ్యోతి న్యూస్:**కార్మికుల సంక్షేమం , వారి హక్కులు ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్క కార్మికుడికి చేరువ చేయడమే లక్ష్యంగా శ్రీ కనకదుర్గా లేబర్ అసోసియేషన్ ముందుకు సాగుతుంది. అమావాస్య సందర్భంగా కనకదుర్గా కాలనీలో కనకదుర్గా లేబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి , పలువురు కార్మికులకు లేబర్ కార్మికుల లేబర్ కార్డుల నమోదు ప్రక్రియ చేపట్టడంతో పాటు అసోసియేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గా లేబర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ రోజువారి కూలీ పనులు , నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అనేక కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన లేకపోవడం వలన వారికి అందవలసిన ప్రయోజనాలు దూరమవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రతీ కార్మికుడిని గుర్తించి లేబర్ కార్డు పరిధిలోకి తీసుకురావడం పై అసోసియేషన్ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. లేబర్ కార్డు నమోదు ద్వారా కార్మికుల వివరాలు అధికారికంగా నమోదు కావడంతో పాటు అర్హత కు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చిన అసోసియేషన్ అండగా ఉంటుందని , ప్రతీ ఒక్క కార్మికుడు లేబర్ అసోసియేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## పెద్దాపురంలో డ్రగ్స్,సైబర్ మోసాలపై విస్తృత అవగాహన

--శక్తి యాప్ డౌన్‌లోడ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి
--సచివాలయ సిబ్బందికి సూచించిన సీఐ వైఆర్కే శ్రీనివాస్



**కాకినాడ జిల్లా ఆగస్టు 12 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురం పట్టణంలో డ్రగ్స్ వినియోగం,సైబర్ మోసాల నివారణతో పాటు శక్తి యాప్ వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ చర్యలు చేపట్టింది.సీఐ వైఆర్కే శ్రీనివాస్ ఆధ్వర్యం లో పెద్దాపురం పట్టణంలోని 8, 10, 9, 11, 12, 13, 14, 15 వార్డుల సచివాలయ సిబ్బందితో అవగాహన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ప్రతి సచివాలయం పరిధిలో ని ప్రజలకు 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు,సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు,శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఐ వైఆర్కే శ్రీనివాస్ సచివాలయ సిబ్బందిని కోరారు.ఆయా వార్డుల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.

## సూర్యలంక పర్యాటక అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి



**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం సూర్యలంకలో పర్యాటక అభివృద్ధికి మరింత ఊతమిచ్చేలా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు సంయుక్తంగా పరిశీలించారు. సూర్యలంకలో జరుగుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పర్యాటకులకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే అంశాలపై అధికారులతో చర్చించారు. సహజ సౌందర్యానికి, సముద్ర తీర అందాలకు ప్రత్యేక గుర్తింపు పొందిన సూర్యలంకను మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఇప్పటికే పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్న బీచ్ ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపడితే స్థానికంగా పర్యాటకుల రాక మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు.సూర్యలంకకు వచ్చే సందర్శకులకు మెరుగైన వసతులు, పరిశుభ్రమైన పరిసరాలు, సౌకర్యవంతమైన రాకపోకలు అందేలా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. బీచ్ సహజత్వానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పర్యాటక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేపట్టాలని పేర్కొన్నారు. పర్యాటక కేంద్రం అభివృద్ధితో బాపట్లకు మరింత పర్యాటక ప్రాధాన్యత పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు కూడా విస్తరించే అవకాశం ఉందన్నారు.సూర్యలంకను కేవలం బీచ్‌కే పరిమితం కాకుండా బాపట్ల జిల్లాలోని ఇతర పర్యాటక ప్రాంతాలతో అనుసంధానిస్తూ సమగ్ర పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రకృతి అందాలను పరిరక్షిస్తూ పర్యాటకులను ఆకర్షించేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తే సూర్యలంకకు మరింత గుర్తింపు తీసుకురావచ్చని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యత, పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పనులను నిర్ణీత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. సూర్యలంక అభివృద్ధి విషయంలో ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే బాపట్ల పర్యాటక రంగానికి కొత్త దిశ లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో విధ్వంసం

- రాష్ట్రాన్ని ఆటవిక ప్రదేశ్ గా మార్చిన ఘనత కూటమిది
- కక్ష సాధింపులు , అక్రమ కేసులే లక్ష్యంగా పరిపాలన
- నియంతృత్వ ధోరణికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్) దుంపల రామారావు
- పరాకాష్టకు చేసిన కూటమి అరాచక పాలన
-హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్
- రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే
- నియోజకవర్గ పరిశీలకులు కరిమి రాజేష్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆరచకత్వాన్ని సృష్టిస్తూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం కొనసాగిస్తున్న కూటమి పరిపాలన పై నియోజకవర్గ వైఎస్సార్సీపీ నేతలు మండిపడ్డారు ఇటీవల వైసీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా పర్యటన విజయవంతం అయిన నేపథ్యంలో అక్కసు తో నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ తో పాటు 20 మంది పై అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పొందూరు మండలం నందివాడ గ్రామంలో మజ్జి గోపాల కృష్ణ తోటలో మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్), రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారి గొంతును అంచవేయడమే లక్ష్యంగా మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, విరూపాక్ష బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్ , జోగి రమేష్ అంబటి రాంబాబు, ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జి చింతాడ రవికుమార్,ఇలా బీసీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని సృష్టిస్తున్నారన్నారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న నిరుద్యోగ భృతి , ఫీజు రీయింబర్స్ మెంట్ రైతు భరోసా అమలు చేయకుండా ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. బీసీ వర్గాలకు చెందిన నాయకులను లక్ష్యంగా చేసుకుని రాజకీయ వేధింపులకు పాల్పడుతూన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతీ పౌరుడికి ఉందని ఆ హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై వైసీపీ ప్రభుత్వం నిరంతరం పోరాడుతుందని ,కూటమి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు కరిమి రాజేష్ మాట్లాడుతూ కూటమి ఆరాచక పాలన పరాకాష్టకు చేరిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి అరాచకాలు దౌర్జన్యాలు పెరిగిపోయాయని దాడులకు పాల్పడుతూ అప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రశ్నించే హక్కు ప్రతిపక్షంపై ఉందని ,ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడతారా అని ఇదేమి పరిపాలన అని మండిపడ్డారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మండల జెడ్పీటీసీ లోలుగు కాంతారావు పంచాయతీ రాజ్ రాష్ట్ర విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జి గోపాల కృష్ణ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చింతాడ సత్యప్రసాద్,పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు జిల్లా చేనేత సంఘం విభాగం అధ్యక్షులు బి సత్యన్నారాయణ గంట్యాడ రమేష్ పైడి నాగభూషణ్ రావు ,జిల్లా పెన్షనర్ల విభాగం అధ్యక్షులు పప్పల రాధాకృష్ణ గుడ్ల మోహన్ మండల విద్యార్థి సంఘం అధ్యక్షులు మెట్ట హరిబాబు మండల యువజన విభాగం అధ్యక్షులు చింతకాయల వాసు ,బొడ్డేపల్లి గంగాధర ,మొకర శంకర రావు, కంబాపు సూర్యారావు , గార వెంకటరమణ అనకాపల్లి గోవింద రావు గురుగుబెల్లి అసిరి నాయుడు వండాన సూరపు నాయుడు కొంచాడ గిరిబాబు ఇప్పిలి రామారావు, గురుగుబెలి శేఖర్ బొడ్డేపల్లి ప్రసాద్ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటకు పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి

-ఒమ్మి బిందు మాధవి రఘురామ్
--నూతన సీహెచ్‌సీ వద్ద జాతీయ రహదారిపై ప్రవేశ, నిష్క్రమణ మార్గం ఏర్పాటు చేయాలి
--తాళ్లూరు లిఫ్ట్ పనులు వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందించాలి



**కాకినాడ జిల్లా ఆగస్టు 12 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జగ్గంపేట పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ కోరారు. బుధవారం కాకినాడలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో జగ్గంపేట ప్రాంతానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రం సమర్పించారు. గతంలో జగ్గంపేటలో ఉన్న సీహెచ్‌సీని నూతన భవనం నిర్మాణం అనంతరం గండేపల్లి మండల పరిధిలోకి మార్చడంతో పట్టణ ప్రజలు వైద్య సేవలకు దూరమయ్యారని చిన్నపాటి అనారోగ్యానికి కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు, పేద, మధ్యతరగతి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని కోరారు.నూతన సీహెచ్‌సీ వద్ద జాతీయ రహదారిపై సరైన ప్రవేశ,నిష్క్రమణ మార్గం లేకపోవడంతో రోగులు, అంబులెన్సులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాంగ్‌రూట్‌లో ప్రయాణించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు ఉన్నందున నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేసి రహదారి భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నత్తనడకన సాగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ,పెండింగ్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని కోరారు.లిఫ్ట్ పూర్తయితే జగ్గంపేట మండలంలోని పలు గ్రామాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి వ్యవసాయానికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వైద్యం,రహదారి భద్రత, సాగు నీటి సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరితగతిన పరిష్కారం చూపాలని జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ విజ్ఞప్తి చేశారు.

## రైతుకు విశిష్ట సంఖ్య ఆధారంగానే ప్రభుత్వ పథకాలు

మండల వ్యవసాయ అధికారి మహేష్..




**కంబదూరు ఆగస్టు 12:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** భూమి కలిగిన ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య ఎంతో కీలకమని కంబదూరు మండల వ్యవసాయ అధికారి మహేష్ రైతన్నలకు సూచించారు.బుధవారం స్థానిక రైతు సేవా కేంద్రం నందు విశిష్ట సంఖ్య నమోదు పై అవగాహన సదస్సును నిర్వహించారు విశిష్ట సంఖ్య ఆధారంగానే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రాయితీ ఎరువులు, నష్టపరిహారం, బీమా, వ్యవసాయ పరికరాలు వంటి ఎన్నో ప్రయోజనాలను లబ్ధి పొందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.అదేవిధంగా పొలంలో పెట్టిన పంట సాగు వివరాలను ఈ క్రాప్ నందు నమోదు చేసుకోవాలని ఆయన రైతులకు వివరించారు.ఎల్ నినో ప్రకృతి వైపరీత్యాల కారణంగా తడి పంట అయిన వరి పంటను సాగు చేయవద్దని, స్వల్ప కాలిక పంటలను విత్తుకోవాలని ఆయన తెలియజేశారు. దీర్ఘకాలిక పంటలను సాగు చేసి నష్టపోవద్దని ఆయన చెప్పారు. ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవడానికి సెప్టెంబర్ 30 వరకు గడువు ఉందని, కనుక రైతులు దిగులు చెందవద్దని అన్నారు..

## ప్రమాదకరంగా మారిన డ్రైనేజీ కాలువ



**హోళగుంద, ఆగస్టు 12, ప్రజా జ్యోతి న్యూస్ -** మండల కేంద్రంలోని స్థానిక కోటవీధిలోని కోట ఆంజనేయ స్వామి గుడి వద్ద ప్రధాన రహదారిపై ఉన్న డ్రైనేజీ కాలువ స్లాబ్ పూర్తిగా ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. కాలువపై ఉన్న సిమెంట్ స్లాబ్ విరిగిపోయి, ఇనుప రాడ్లు బయటకు తేలి గుంతలా తయారైంది.దీనివల్ల రాత్రివేళల్లో ఆ దారి గుండా వెళ్లే వాహనదారులు, బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారు ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఆ గుంతలో పడి గాయపడే అవకాశం ఉంది. లోపల విరిగిపోయిన రాళ్లు కాలువను పూడ్చివేయడంతో మురుగునీటి ప్రవాహానికి సైతం అడ్డంకిగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి, వెంటనే ఈ కాలువకు నూతన స్లాబ్ నిర్మాణం చేపట్టి ప్రమాదాలను నివారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఖో-ఖో రాష్ట్రస్థాయి పోటీలకు కామవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి కే.నాగేష్ ఎంపిక



**కౌతాళం ఆగస్టు 12 ప్రజా జ్యోతి** మంగళవారం రోజున జరిగిన అమరావతి ఛాంపియన్షిప్ అండర్ -23 ఖో - ఖో కేటగిరి విభాగంలో కర్నూలు జిల్లా ఔట్డోర్ స్టేడియం నందు జరిగిన జిల్లా టీం జట్ల ఎంపికలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామవరం విద్యార్థి కే.నగేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 27 నుంచి 29 వరకు గుంటూరు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకుకి ఎంపిక కావడం జరిగింది. ఇందుకు గాను గౌరవనీయురాలైన హెడ్మాస్టర్ షేక్ గౌసియా బేగం మరియు ఫిజికల్ డైరెక్టర్ బి.శ్రీరాముడు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## సులేకేరి గ్రామంలో టిడిపి క్లస్టర్ స్థాయి సమావేశం



**కౌతాళం ఆగస్టు 12 ప్రజా జ్యోతి** బుధువారం రోజున మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం సులేకేరి గ్రామంలో కౌతాళం మండల తెదేపా అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు అధ్యక్షతన క్లస్టర్ ఇంచార్జ్ కురువ ఈరన్న స్వగ్రహం నందు మండల స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఈరోజు మండలం నందు ముఖ్య సమస్యలు ఎల్ నినో ప్రభావం, త్రాగు నీటి సమస్యలు, రోడ్ మరమ్మతులు మరియు కూటమి ప్రభుత్వం రెండేళ్లో అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి,ప్రజలతో మమేకం రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికలు గురించి తీర్మానలు రూపంలో రాయడం జరిగినది.ఈ కార్యక్రమములో క్లస్టర్ ఇంచార్జీలు వెంకటపతిరాజు,కురువ ఈరన్నకాత్రికి చంద్రన్న, యూనిట్ ఇంచార్జీలు నాగేశ్వర రావు,నభీ సాబ్,చిరంజీవి, మరిస్వామి, సీనియర్ నాయకులు పట్టాభి,కురువ వీరేష్, బోయ మారెప్ప, సౌద్రి బసవరాజు,సన్నప్ప, అయ్యప్పసన్నప్ప రామన్న గౌడ్, పట్టణ అధ్యక్షులు డా" రాజనందు,లక్కే గోవిందు, సుభాన్, శ్రీధర్,మహాదేవ, తెలుగు రైతు అధ్యక్షులు గిరి, బ్రహ్మేంద్ర, మహంతేశ్,శివమూర్తి మొదలగు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డి ఎస్ సి ఉద్యోగాల కల్పన సి ఎం చంద్రబాబు తోనే సాధ్యం

## డి ఎస్ సి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదు.....

### ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి





**హోళగుంద, జులై 30 (ప్రజా జ్యోతి న్యూస్):**డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కేవలం విజనరీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోనే సాధ్యమైందని ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి స్పష్టం చేశారు. డిఎస్సీ నియామకాలపై మాట్లాడే నైతిక హక్కు వైకాపా నాయకులకు లేదని ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఎల్లార్తి, హోళగుంద గ్రామాల్లో వైకుంఠం జ్యోతి పర్యటించారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ 2024లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను ఆమె ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఉపాధ్యాయుల సన్మానం -- వైకాపా పాలనపై ధ్వజం**

ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ... 2024 సార్వత్రిక ఎన్నికల హామీ మేరకు అధికారంలోకి వచ్చిన స్వల్ప వ్యవధిలోనే దాదాపు 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగుల కలలను నిజం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గడిచిన 2019-2024 వైకాపా హయాంలో ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారని విమర్శించారు.

**కళాశాల సందర్శన -- సమస్యల పరిష్కారానికి హామీ**

పర్యటనలో భాగంగా హోళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలను వైకుంఠం జ్యోతి సందర్శించారు. ఈ క్రమంలో కళాశాలలోని మౌలిక వసతుల కొరతతో పాటు, నాణ్యత లేని మధ్యాహ్న భోజనం నిమిత్తం విద్యార్థులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆమె, సంబంధిత అధికారులతో మాట్లాడి నివేదిక తెప్పించుకుంటా మని, కళాశాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితవాడల సమస్యలపై 24న కలెక్టరేట్ వద్ద మహాధర్నా

**స్మశాన స్థలాలు మౌలిక వసతులు కల్పించాలి**

**రైతులకు నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలి సీపీఎం**




**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల జిల్లాలో స్మశాన స్థలాలు లేని దళితవాడలకు వెంటనే స్థలాలు కేటాయించడంతో పాటు, దళిత కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 24న బాపట్ల కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.బాపట్లలోని ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రమాదేవి మాట్లాడారు. సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,200 గ్రామాల్లో, బాపట్ల జిల్లాలో 50 గ్రామాల్లో దళితుల స్థితిగతులపై సర్వే నిర్వహించామని తెలిపారు. జిల్లాలో పరిశీలించిన 50 గ్రామాల్లో సుమారు 30 గ్రామాల్లో దళితులకు శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉన్నట్లు వెల్లడైందన్నారు.అనేక దళితవాడల్లో తాగునీరు, రహదారులు, ఇళ్ల స్థలాలు, పాఠశాల భవనాలు, ఇతర మౌలిక వసతుల కొరత ఉందన్నారు. ఉపాధి హామీ పథకంలోనూ గ్రామాల్లో 50 రోజులకు మించి పని కల్పించకపోవడంతో అత్యధికులకు రెండు, మూడు వారాల పని మాత్రమే లభిస్తోందని పేర్కొన్నారు. దళితులపై వివక్షను అరికట్టడంలో అధికారులు, పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించాలని కోరారు.గత ఏడాది కృష్ణా నది వరదలు, మొంథా తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఇప్పటికీ పరిహారం అందకపోవడం దారుణమని రమాదేవి అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పెంచిన నష్టపరిహారాన్ని కూడా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. వెంటనే పరిహారం విడుదల చేయకపోతే రైతులను కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చరించారు.దళితుల సమస్యలపై ఈ నెల 24న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద దళిత, ప్రజా సంఘాలతో కలిసి ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. ఆగస్టు 15న కుల, మత విద్వేషాలకు తావులేకుండా ప్రజలంతా సోదరభావంతో జాతీయ జెండాను ఎగురవేసి సమైక్యత కోసం ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సి.హెచ్. గంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ. కృష్ణమోహన్, ఎన్. బాబురావు, సి.హెచ్. మాణిలాల్, నాయకులు ఎం. వసంతరావు, పి. కొండయ్య, కె. శరత్, యం. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి దుర్మరణం





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)**దగొల్లప్రోలు మండల పరిధిలోని తాటిపర్తి పుంత రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... తాటిపర్తి గ్రామానికి చెందిన పొన్నాడ కేశవ్ (47)పిఠాపురంలోని ఒక సెల్ ఫోన్ షాపులో పనిచేస్తున్నాడు.మంగళవారం ఉదయం సుమారు 9:25 గంటల సమయంలో ఆయన తన మోటార్ సైకిల్‌పై పిఠాపురం వెళ్లేందుకు తాటిపర్తి పుంత రోడ్డులో బయలుదేరాడు. మార్గమధ్యంలో కోళ్లఫారం సమీపానికి వచ్చేసరికి, పిఠాపురం చీస 216 రోడ్డు వైపు నుండి తాటిపర్తి గ్రామానికి అతివేగంగా, నిర్లక్ష్యంగా వస్తున్న అశోక్ లేలాండ్ బడా దోస్త్ వ్యాన్ హారన్ కొట్టకుండా కేశవ్ మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కేశవ్ బైక్‌తో సహా రోడ్డుపై పడిపోవడంతో ఆయన తలకు బలమైన రక్తగాయమైంది. ఒంటిపై తీవ్రమైన రాపిడి, గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో ఆయనను 108 అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో కేశవ్ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గొల్లప్రోలు ఏ. ఎస్ఐ కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించారు. గొల్లప్రోలు ఎస్ఐ. నౌడ్ రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రెండేళ్ల కూటమి పాలనపై ఎమ్మెల్యే సత్యప్రభ ఇంటింటా ప్రచారం


--వేములపాలెంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం

-- ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన లొండ లోవరాజు,వనపర్తి నాగేశ్వరరావు



**కాకినాడ జిల్లా ఆగస్టు 12(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం వేములపాలెం గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.స్థానిక నాయకులు లొండ లోవరాజు,వనపర్తి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేయడంతో పాటు,గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే సత్యప్రభ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబి,టీడీపీ స్టేట్ యూత్ సెక్రటరీ లొండ లోవరాజు,మాజీ సర్పంచ్ వనపర్తి నాగేశ్వరరావు, సీనియర్ టీడీపీ నాయకుడు రెడ్డి అమర్నాథ్ చౌదరి,కూటమి నాయకులు గొంతిన సురేష్, మంతెన వెంకటరమణ,ఇళ్ల అప్పారావు,అడ్డాల త్రిమూర్తులు, మిరియాల శ్రీను,నిమ్మల రాంబాబు,యర్రాబత్తుల గోవిందదునాయుడు,సుంకర భవాని,కొంగన నాని,గుండం సత్తిబాబు, శీరం శ్రీను తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమి వివాదంలో రైతుకు బెదిరింపులు



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) పిఠాపురం మండలం** కందరాడ గ్రామానికి చెందిన రైతు దేసి నెట్టి వెంకటేశ్వరరావు, తన భూమి విషయంలో కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి పాల్పడుతూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. 2025లో ఎల్‌పీ నంబర్ 600లోని 26 సెంట్ల భూమిని ఎఫ్‌కే పాలానికి చెందిన భూమిగా కొనుగోలు చేసి, చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. భూమికి సంబం ధించిన రికార్డులు, పత్రాలు తన వద్ద ఉన్నాయని, ప్రస్తుతం కూడా తామే ఆ భూమిని సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు.అయితే భూమిని తనకు విక్రయించిన నల్ల గంగారావు ప్రస్తుతం వచ్చి సదరు భూమి తమదేనంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తనపై భయభ్రాంతులకు గురిచేయడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ కూడా పొందినట్లు తెలిపారు.ఈ క్రమంలో బుధవారం తాను పొలంలో పనులు చేసుకుంటుండగా కేసిరెడ్డి శివ, స్వామి, రాంబాబు, మంగ తదితరులు అక్కడికి వచ్చి తనను చంపేస్తామని బెదిరించినట్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. భూమికి సంబంధించిన అన్ని రికార్డులు తన వద్ద ఉన్నాయని, న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను కూడా గౌరవించాలని కోరారు.తనకు ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేసిన రైతు.. సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులు భూమి రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించి, తనకు రక్షణ కల్పించడంతో పాటు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మార్టూరు మండల టీడీపీకి నూతన సారథ్యం

**అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శివరాత్రి శ్రీనివాసరావు, గొట్టిపాటి వెంకట్రావు**




**బాపట్ల ఆగస్టు 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మార్టూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి కొత్త నాయకత్వం ఏర్పాటైంది. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండల నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా జొన్నతాళికి చెందిన శివరాత్రి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మార్టూరుకు చెందిన గొట్టిపాటి వెంకట్రావు బాధ్యతలు చేపట్టనున్నారు.గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నూతన కమిటీ కీలకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సమష్టి కృషితో మార్టూరు మండలంలో పార్టీకి మరింత పటిష్టమైన పునాది వేయాలని కోరారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలిపారు.నూతన కమిటీ: ఉపాధ్యక్షుడిగా జొన్నలగడ్డ యేసుపాదం (కోనంకి), ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పాలేపు జానకిరామయ్య (ద్రోణాదుల), తన్నీరు శ్రీనివాసరావు (వలపర్ల), షేక్ కరీముల్లా (మార్టూరు), కార్యదర్శులుగా పోలా చిట్టిబాబు (డేగరమూడి), చెన్నుపాటి అంజనేయులు (తాటివారిపాలెం), తన్నీరు రామాంజనేయులు (రాజుపాలెం), కోశాధికారిగా తల్లూరి రమేష్ (లక్కవరం) నియమితులయ్యారు.

## ఎన్,ఎన్,ఎం,ఎస్ ఫలితాలలో నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక..



**కంబదూరు ఆగస్టు:12(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్) పరీక్షలలో మండల పరిధిలోని నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 5 మంది విద్యార్థులు ఎంపికై రికార్డు సృష్టించారు. కంబదూరు మండల వ్యాప్తంగా 5 మంది విద్యార్థులు ఎంపిక కాగా ఒక్క నూతిమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే 5 మంది ఎంపిక కావడం నూతిమడుగు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకే కాకుండా మండలానికే గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారులు ఉమాపతి, మదన్ మోహన్, నూతిమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖరరెడ్డి, ఉపాధ్యాయలు, గ్రామస్థులు కొనియాడారు. ఈ ప్రతిభా స్కాలర్షిప్ కు ఎంపికైన 5 మంది విద్యార్థులకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలును ,4 సంవత్సరాలు పాటు వస్తుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. (ఎన్,ఎన్,ఎం,ఎస్)స్కాలర్షిప్ కి ఎంపికైన విద్యార్థులు అశ్విత్ కుమార్, దాసరి నిహాస్ యాదవ్, ఋషిక్ ధవన్, నిహారిక, జాహ్నవి లను మండల విద్యాశాఖ అధికారులు ఉమాపతి, మదన్ మోహన్, ఉపాధ్యాయ బృందం, గ్రామప్రజలు అభినందించారు.

## పర్యావరణ సమతుల్యతలో ఏనుగులు కీలకం.

**కేఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెచ్ఎం పద్మావతి.**




**ముత్తుకూరు, ఆగస్టు 12( ప్రజా జ్యోతి)** పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో ఏనుగులు కీలకపాత్ర పోషిస్తాయని కేఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్మాస్టర్ పద్మావతి అన్నారు. బుధవారం ఈ స్కూల్ నందు విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రపంచ ఏనుగుల సంరక్షణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఏనుగుల వేషధారణ అలంకరించి ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. విద్యార్థులకు ఈ కార్యక్రమం గురించి సమగ్రంగా తెలియజేశారు. తదుపరి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం!..

రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్,శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి!..

మనవి.ఆర్.పురం,మండలంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం!..

పలు గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ!..

పలు గ్రామాల్లో వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీనలో చేరికలు!..





**వి.ఆర్.పురం,ఆగష్టు12(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ప్రజాసంక్షేమమే ప్రధానధ్యేయంగా,కూటమి ప్రభుత్వ, పాలన సాగుతుందని రాష్ట్రఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి, అన్నారు.బుధవారం తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, పర్యవేక్షణలో రెండేళ్ళనమ్మకం ,సంక్షేమం అభివృద్ధిపై "ఇంటింటికీ తెలుగుదేశం, కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మండలంలోని ములకనపల్లి, పంచాయతీలోని, జల్లివారి గూడెం, కుంజవారిగూడెం, కొత్తపేట, ములకనపల్లి, కుందులూరు, పంచాయతీలోని కుందులూరు, తెల్లవారిగూడెం గ్రామాల్లో, చిన్నమట్టపల్లి పంచాయతీలోని ప్రత్తిపాక, చిన్నమట్టపల్లి, గ్రామాల్లో, రేఖపల్లి, పంచాయతీలోని ఉమ్మడివరం, అన్నవరం గ్రామాల్లో, రాజుపేట పంచాయతీలోని రాజుపేట కాలనీలో, వడ్డిగూడెం పంచాయతీ ఒడ్డిగూడెం గ్రామంలో రెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పార్టీ శ్రేణులు గ్రామస్తులు పూలమాలలు వేసి, తిలకం నుదుటన తిలకందిద్ది హారతులు ఇచ్చి ఆమెకు ఘనంగా ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రతీ ఇంటికీ వెళ్ళికూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈపర్యటనలో ఆమె రామవరం పంచాయతీలోనీ గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంచేసి,కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి సంక్షేమం' డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పరామర్శించారు!..**

అదేవిధంగా శ్రీరామగిరిగ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన నాళ్లరపు నవీన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టువల్ల నిర్వాసితులవుతున్న ప్రతిఒక్క అర్హుడైన నిర్వాసితునికి కూటమి ప్రభుత్వం న్యాయంచేస్తుందని,ఎవ్వరు అధ్యర్యపడొద్దని ఆమె సూచించారు.

**అద్భుతమైన రాజధాని దేశం గర్వపడేలా!..**

అద్భుతమైన రాజధాని, దేశంగర్వించేలా అమరావతిని ఎకనామిక్ రీజియన్ గామార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే నని,పేర్కొన్నారు.అలాగే మేనిఫెస్టోలో ఇవ్వనిహామీలు, కూడా అమలు చేస్తున్నట్లు వివరించారు.మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి ప్రభుత్వం అందిస్తున్నదని,ఇదినిజం కాదాని అడిగారు.గత ప్రభుత్వం కన్నా మెరుగైనపాలన అందిస్తూ,విధివిధానాలపై చైతన్యం అబ్బురపడే నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన, భారతీయ జనతా పార్టీ, నాయకులు కార్యకర్తలు భారీగా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో గ్రంథాలయ శాస్త్ర పితామహుడు రంగనాథన్ జయంతి వేడుకలు



**పాలకొల్లు, ప్రజాజ్యోతి రిపోర్టర్ రామం.ఆగస్టు 12 :** గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ సియాలి రామామృత రంగనాథన్ 134వ జయంతి వేడుకలను పాలకొల్లు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పాలకురాలు వర్ధనపు శాంత కుమారి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత రంగనాథన్ చిత్రపటానికి శాంతకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. చదువరులు, అభివృద్ధి కమిటీ సభ్యు లు పాల్గొన్న ఈ కార్యక్రమం లో శాం.తకుమారి రంగనాథన్ జీవిత విశేషాలను వివరించారు. తమిళనాడు రాష్ట్రం తంజా వూరులో 1892 ఆగస్టు 12వ తేదీన జన్మించిన రంగనాథన్ ప్రాథమిక విద్య నుండి గ్రాడ్యుయేషన్ వరకు తంజావూర్ లో విద్యనభ్యసించారని, అనంతరం లండన్ విశ్వవిద్యాలయంలో గ్రంథాలయ శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించారని తెలిపారు. బెనారస్, ఢిల్లీ విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ గా సేవలందించిన రంగనాథన్ 10 ఏళ్లపాటు ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్షులుగా విశిష్ట సేవలు అందించారన్నారు. దేశంలోనే మొదటి గ్రంథాలయ అధికారిగా 1924 లో విధుల్లో చేరి అందరికీ ఆదర్శంగా నిలిచారని, 1931లో గ్రంథాలయా నికి పంచ సూత్రాలను ప్రతిపాదించి అందరి ప్రశంసలు అందుకున్నారని, గ్రంథాలయ శాస్త్ర పితామహునిగా భారత ప్రభుత్వం గుర్తించి 1957లో పద్మశ్రీ అవార్డుతో ఘనంగా సత్కరించారన్నారు. అధ్యయనం కొరకు పుస్తకాలు, ప్రతి పుస్తకానికి ఒక చదువరి, ప్రతి చదువరికి ఒక పుస్తకం, చదువరి సమయం వృధా కారాదు, అందరికీ పుస్తకాలు, గ్రంథాలయం పెరుగుతున్న సజీవ సంస్థ అని గ్రంథాలయ పంచ సూత్రాలను రంగనాథన్ ప్రతిపాదించినందుకు, గ్రంథాలయ పితామహుడిగా పేరు ప్రఖ్యాతులు పొందిన రంగనాథన్ 1972 సెప్టెంబర్ 27వ తేదీన కన్ను మూశారని తెలిపారు.రంగనాథన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆగస్టు 12వ తేదీన గ్రంథాలయ పాలకుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని గ్రంథాలయ పాలకురాలు వర్ధనపు శాంతకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పిఆర్ఓ ఎంఎన్ వి సాంబశివరావు, సహాయ కార్యదర్శి జి. సీతారాం, సభ్యులు కొప్పినీడి కళ్యాణ్ కుమార్, వివిఎస్.ఎన్ మూర్తి, మహమ్మద్ సలావుద్దీన్, జి. మల్లికార్జునరావు, కె. ప్రసాద్ తదితరులు పాల్గొని రంగనాథన్ కు నివాళులు అర్పించారు.

# మారుమూల పంచాయతీల గిరిజన గ్రామాలలో విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాలు



**అనంతగిరి మండలం. ఆగస్టు 12. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** మంగళవారం నాడు శివలింగపురం ప్రైవేట్ అతిథి గృహంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో అరకు ఇంచార్జ్ దోన్నుదొర పిలుపుతో నాయకుల్లో జోష్ పెరిగి పెరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. జీనబాడు. పినకోట. పెదకోట. కివర్ల పంచాయితీల గిరిజన గ్రామాలలో బుధవారం నాడు అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు. మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర. మండల పార్టీ ఉపాధ్యక్షుడు. భీమరాజుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార నిర్వహణకార్యక్రమం జోరుగా సాగింది. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి గిరిజన గ్రామ గడపగడపకు నాయకులు స్వయంగా వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు. స్త్రీ శక్తి. అన్నదాత సుఖీభవ యొక్క వివరాలు లబ్ధిదారులకు వివరించి పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండేళ్ల పాలనలో అనేక సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అద్భుతమైన రీతిలో అందుతున్నాయని. పాలన విధానం పరం చాలా బాగుందని సంక్షేమ ఫలాలుఅందుకుంటున్న నాలుగు పంచాయతీల గిరిజన గ్రామాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ చెప్పడంతో నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.ఒకే రోజు నాలుగు పంచాయతీలగిరిజన గ్రామాలు పర్యటించడం కార్యక్రమాల యొక్క వివరాలు ప్రజలకు తెలియపరచడం. అంత తేలికైన విషయం కాదు అరకు నియోజకవర్గ ఇన్చార్జి నాయకుల సమావేశంలో పిలుపు ఇవ్వడంతో ఒక్కసారిగా తెలుగుదేశం మండల పార్టీ నాయకుల్లో జోష్ పెరిగిందని స్పష్టమవుతుంది. ఈ సందర్భంగా సుబ్బారావు.నరేంద్ర. భీమరాజులు బుధవారం నాడు అనంతగిరిలో ప్రజా జ్యోతి దినపత్రికతో మాట్లాడుతూ పార్టీ నియమా నిబంధనలు. ఇన్చార్జి దొర ఆదేశాలు మండల కమిటీ పాటిస్తూ నిర్ణీత కాలంలో ఇంటింటి కార్యక్రమాలు పూర్తి చేసి తగిన సమాచారం పార్టీకి ఇవ్వడం జరుగుతుందని ఇందుకు ప్రతి కార్యకర్త. క్లస్టర్ ఇంచార్జీలు. గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షులు.పార్టీ అనుబంధం కమిటీల ప్రతినిధులు విస్తృతంగా కార్యక్రమంలో పాల్గొని ముందుకెళ్లవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రధాన కార్యదర్శి నరేంద్ర అన్నారు. మండల స్థాయిలో పార్టీ పరంగా సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా ఫోన్ ద్వారా గాని స్వయంగా కలిసి సమస్య వివరిస్తే సహకరించేందుకు ఎల్లవేళల మండల కమిటీ సిద్ధంగా ఉంటుందని.ఈ విషయం ప్రతి ఒక్క నాయకుడు.కార్యకర్త గుర్తు గుర్తుపెట్టుకోవాలని ప్రజా జ్యోతి పత్రిక ద్వారా ప్రధాన కార్యదర్శి విన్నవించుకున్నారు. కలిసి పని చేద్దాం స్థానిక సంస్థ ఎన్నికలలో జెండా ఎగరవేదం ఎం.పీ.పీ స్థానాన్ని కైవసం చేసుకుందాం అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాలుగు పంచాయతీల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ కౌతాళం మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు జన్మదిన వేడుకలు



**కౌతాళం, ఆగష్టు 12 ప్రజా జ్యోతి** కౌతాళంలో జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొని అనంతరం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎరిగేరి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాల్మీకి బసవరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయించి,శాలువా పూలమాలాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎరిగేరి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఎరిగేరి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు నాపైన మా కుటుంబంపైన చూపిస్తున్న అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానమని తెలియజేసిన యువనేత చూడి సురేష్ నాయుడు ఈ కార్యక్రమంలో పూజారి పెద్ద హను మంతు,యూనిట్ ఇంచార్జ్ చెవుల రమేష్,గబుగ నాగేష్, కోళ్లఫారం శ్రీరాములు,వడ్డే రంగ స్వామి,ఉప్పరి వీరేష్,గడిగే రమేష్,గోవిందు,మార్క్,రామాంజినేయులు,కోసిగి రంగస్వామి కాత్రికి చంద్ర, ఏ.సి.వీరేష్,జుట్ల నాగరాజు,హరి, మల్లయ్య, ఆదాము,సీదురా నాగరాజు రామాంజులు, కురువ వీరేష్, పూజారి రమేష్,కరెంటు ఈరన్న మరియు మండలంలోని వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

## గంజాయి కట్టడికి పోలీసుల కొత్త చర్యలు

ప్రజల సహకారంతో మాదకద్రవ్యాల కట్టడికి పోలీసుల చర్యలు



**విజయనగరం ఆగస్టు 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలో గంజాయి వినియోగం, విక్రయాలను అరికట్టేందుకు పోలీసుశాఖ మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. గంజాయి వినియోగం లేదా విక్రయాలకు సంబంధించి ఖచ్చితమైన సమాచారం అందించి, నిందితుల ను పట్టుకోవడంలో సహకరించే వారికి 5 వేల రూపాయల నగదు బహుమతి అందజేయను న్నట్లు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఐపీఎస్ తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల ప్రభావం యువత భవిష్యత్తుపై పడటంతో పాటు, నేరాలకు దారితీసే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గంజాయి సరఫరా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112కు తెలియజేయాలని సూచించారు.సమాచారం అందించే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్పీ స్పష్టం చేశారు. గంజాయి రహిత సమాజం కోసం పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

తాళ్లపూడిలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటి ప్రచారం

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





**తాళ్లపూడి, ఆగస్టు 12, ప్రజాజ్యోతి న్యూస్** మండల కేంద్రమైన తాళ్లపూడిలో టిడిపి నాయకులు నామన పరమేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే బీసీ కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా అని నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "దేశంలో ఏ రాష్ట్రంలోనూ వృద్ధాప్య పింఛను రూ.4 వేలు ఇవ్వడం లేదని పేదలను ఆదుకోవాలన్న సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు రూ.4 వేల పింఛను అందిస్తున్నారు అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నాం" అని అన్నారు.పెంచిన పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల లబ్ధి వివరాలపై ప్రజలతో చర్చించారు. కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న మహిళల ప్రశ్నకు సమాధానంగా "వచ్చే రెండు నెలల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు మంజూరు చేస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఉడత వీరేంద్ర, కడల్ కిరణ్, అల్లూరి రాంబాబు, అన్నమరెడ్డి రమణ, సొసైటీ అధ్యక్షుడు అనపర్తి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సుభద్ర, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికే పాదయాత్ర సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

## హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం



**బేతంచెర్ల:ఆగస్టు12(ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వం, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యాయని తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు బుధవారం సిపిఐ చేపట్టిన పాదయాత్రలో ధ్వజమెత్తారు.ఆగస్టు 6 నుండి 15వ తేదీ వరకు జరుగుతున్న పాదయాత్ర ప్రచార ఆందోళనలో భాగంగా మండల సిపిఐకార్యదర్శి యన్న భార్గవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా రైల్వే గేట్ల వారికి సాగింది.ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం దశాబ్దపు కాలంగా దొంగ ఓట్లతో అధికారం చేలాయిస్తుందని,ఈ మధ్యనే కేంద్రంలో జరిగిన జన్ జెడ్ నిరసనల్లో విద్యార్థులు చేపట్టిన నీట్ ఆందోళనలో మోడీ ప్రభుత్వం దిగి వచ్చి సంబంధిత విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేయించే వరకు పోరాడారని, ఆ విద్యార్థుల ఉద్యమంలో మోడీ ప్రభుత్వం ఓటమికి పునాదులు పడ్డాయని, ఇకనుండి మోడీ ప్రభుత్వం ఆటలు సాగవని ఆయన ధ్వజమెత్తారు.వర్షాలు లేక విలవిల లాడుతున్న రైతన్నను ఆదుకోవాలని పట్టణంలోని శివారు కాలనీలో సిసి రోడ్లు లైట్లు ఏర్పాటు చేయాలని, చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే మూడు వేల రూపాయలు మంజూరు చేయాలని, పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం,గ్రామాల్లో మూడు సెట్ల స్థలం మంజూరు చేయాలని డోన్ నియోజకవర్గంలో నిరంతరం గోరుకొల్లు ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ పాదయాత్ర లో సిపిఐ సహాయ కార్యదర్శి తిరుమలేష్, దస్తగిరి, పట్టణ కార్యదర్శి నాగరాజు ఎస్ టి యు జిల్లా కార్యదర్శి ఆజాంబెగ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐటీయూసీ నాయకురాలు మహాలక్ష్మి నాగలక్ష్మి పుష్పవతి, సీనియర్ నాయకులు సంజీవుడు, బాలకృష్ణ శ్రీరాములు నాగేశ్వరావు మధు, భాస్కర్ గౌరీ ఉదయ్ దేవరాజు ప్రదీప్ హమీద్, మహబూబ్, ప్రవీణ్,శివ అధిక సంఖ్యలో యువకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**బేతంచెర్ల: ఆగస్టు 12(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శేషారెడ్డి హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భార్గవ్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి గారు హాజరై ఉమ్మడిగా ఏఐఎస్ఎఫ్ జండా ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం గా ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు విరోచిత పోరాటాలు నిర్వహించి అనేకమంది విద్యార్థి నాయకులను బలిదానాలు చేసిందని, ప్రస్తుతం దేశంలో నూతన విద్యా విధానం పేరుతో విద్యను పూర్తిగా కాషాయికరణగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పడిందని, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలని డిమాండ్ చేశారు, జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని తక్షణమే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, తక్షణమే జీవో నెంబర్ 77కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల పైన పోరుబాటు సాగించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు బడ్జెట్లో 50% నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించకుండా పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలనిడిమాండ్ చేశారు, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు 10700 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ టి ఏ ను రద్దుచేసి నీట్ పేపర్ నిర్వహణ రాష్ట్రాలకే అప్పగించాలని డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యారంగంలో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు స్పందించాలని విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నించడం అలవర్చుకోవాలని దేశ నాయకుల స్ఫూర్తితో ప్రతి ఒక్క విద్యార్థి నడుచుకోవాలని సూచించారు, జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 91వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు, అనంతరం 91వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దస్తగిరి తిరుమలేష్ ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రీకర్, మధు, గౌరి ఉదయ్,భాస్కర్ దేవరాజు,



హమీద్ మహబూబ్, కిషోర్ ,సురేష్ సుదర్శన్, ప్రసాద్, అస్లాం బాలు, గోపి,ప్రవీణ్,మధుతేజ మరియు అధిక సంఖ్యలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# బి.పత్తిపాడులో ఘనంగా పెద్దింట్లమ్మ తల్లి ఆషాఢ మాస వేడుకలు





**కాకినాడ జిల్లా పిఠాపురం మండలం (ప్రజా జ్యోతి)** బి.పత్తిపాడు గ్రామంలో గ్రామదేవత శ్రీ పెద్దింట్లమ్మ తల్లి ఆషాఢ మాస వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గ్రామంలోని పెద్దింట్లమ్మ తల్లి ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలు చేపట్టి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.ఆషాఢ మాస వేడుకల సందర్భంగా బి.పత్తిపాడు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది. మహిళా భక్తులు ప్రత్యేకంగా పూజా సామగ్రిని తీసుకువచ్చి అమ్మవారికి పట్టు చీరలు, పసుపు, కుంకుమ, పండ్లు, స్వీట్లు, కొబ్బరికాయలు తదితర నైవేద్యాలను సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని భక్తులు ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.గ్రామదేవత పెద్దింట్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలపై అమ్మవారి కరుణ ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పలు ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, తీర్థప్రసాదాల పంపిణీ వంటి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఊటా రామకృష్ణ, ప్రముఖులు అరవ సూరిబాబు, చోడిశెట్టి శివ, ఊటా కనకారావు, కొనగాల నాగేశ్వరావు, పేరెడ్డి చక్రనారాయణ, చోడిశెట్టి మహేష్, ఊటా శ్రీనివాసరావు, చోడిశెట్టి వీరబాబుతో పాటు గ్రామ కాయిదా పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఆషాఢ మాస వేడుకలను పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వేడుకలు గ్రామ ప్రజల్లో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయని గ్రామ పెద్దలు తెలిపారు. పెద్దింట్లమ్మ తల్లి ఆశీస్సులతో బి.పత్తిపాడు గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని వారు ఆకాంక్షించారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 90వ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 90 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురంలో విద్యార్థులకు వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ యొక్క చరిత్ర, ఆశయాలు, విద్యార్థి హక్కుల పరిరక్షణలో సంస్థ పాత్ర, దేశ నిర్మాణంలో విద్యార్థుల బాధ్యతల గురించి అవగాహన కల్పించడంజరిగింది, ఈ కార్యక్రమంలో ఏబీవీపీ భాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం, నాణ్యమైన విద్య, దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం కోసం ఏబీవీపీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.

## ఇది 100%నిజం!..

**మాటఇస్తున్నా!..**
**నిర్వాసితులు కోరుకున్నచోటే పునరావాసం!..**
**శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి!..**



**వి.ఆర్.పురం, ఆగస్టు12 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఇంటింటికీ తెలుగుదేశం, కార్యక్రమంలో భాగంగా వడ్డిగూడెం, గ్రామంలో పాల్గొన్న, రాష్ట్రఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి ,కిబుధవారం,స్థానిక వడ్డిగూడెం,నిర్వాసితులు కొత్తపల్లిలో పునరావాసం వద్దని విజ్ఞప్తి చేశారు.అలాగే కొయ్యల గూడెం ,తాడ్వాయి, తిరువూరు, పునరావాసం, కావాలని కోరుకున్నారు. దీనికి స్పందించిన శాసన సభ్యురాలు మిర్యాల శిరీషాదేవి,పోలవరం నిర్వాసితప్రజలు వారు కోరుకున్నచోటే పునరావాసం కల్పించబడుతుందని, హామీ ఇచ్చారు.దీంతో పోలవరంముంపు, నిర్వాసిత ప్రజల ముఖాలలో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు భారీగా తరలివచ్చారు.

## రూ.25 లక్షల తో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్య ప్రభ శంకుస్థాపన

-- ?ఇంటింటికీ కూటమి సంక్షేమ పాలన ప్రచారం





**కాకినాడ జిల్లా ఆగస్టు 12 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. బుధవారం మండలంలోని పాండవుల పాలెం ఎంపీ సానా సతీష్ బాబు నిధులు తో రూ. 15 లక్షలు తో కమ్యూనిటీ హాల్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అలాగే వేములపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో రూ. 13.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**-- ?రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులు..**

అనంతరం ఎరకంపాలెం గ్రామంలో రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు ఎంపీ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో వినాయకుడి గుడి వద్ద నుంచి శివాలయం వరకు నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

**-- ?ఇంటింటికీ సంక్షేమ ఫలాలు..**

వేములపాలెంలో నిర్వహించిన "కూటమి రెండేళ్ల పాలన - అభివృద్ధి, సంక్షేమం" ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత మేడిశెట్టి బాబి, టిడిపి నేత రెడ్డి అమర్నాథ్ చౌదరి, ఇల్లా అప్పారావు, నిమ్మల రాంబాబు, లొ0డ లోవరాజు, తూము కొండబాబు,తలంపంటి బుజ్జి, శీర0 శ్రీను,ఎంఈఓ వి రాజుబాబు, పిఆర్ జెఈ ఎం సత్య ప్రకాష్, పంచాయతీ కార్యదర్శిలు మణికంఠ, శ్రీనివాస్, హెచ్ఎం సిహెచ్ వి సూర్య వతి, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాస్ మహారాజా రవితేజ 'ఇరుముడి' ట్రైలర్ వచ్చేసింది..

మాస్ మహారాజా రవితేజ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఇరుముడి' ట్రైలర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక లాంచ్ ఈవెంట్‌లో చిత్ర యూనిట్ ఈ ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ ఆద్యంతం సినిమాపై భారీ అంచనాలను పెంచేలా ఉంది. రవితేజను ఇప్పటివరకు ఎన్నడూ చూడని సరికొత్త డిఫరెంట్ వేరియేషన్‌లో ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఒకవైపు అదిరిపోయే మాస్ యాక్షన్ ఎలిమెంట్స్, మరోవైపు తండ్రీకూతుళ్ల మధ్య ఉండే హృదయానికి హత్తుకునే ఎమోషనల్ బాండింగ్, అలాగే కథకు తగ్గట్టుగా జోడించిన డివైన్ టచ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు అద్భుతమైన బాణీలు అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్ మరియు టీ-సిరీస్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 21న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

ఆగస్టు 21న గ్రాండ్ రిలీజ్!



# కొలమానం లేని సరదాలు



అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ సంస్థ తెరకెక్కిస్తున్న చిత్రం 'రోమాంచకం'. సుమంత్‌ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ వేగం పెంచారు. బుధవారం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. 'ఈ లోకం ఎంతో కొత్తగా, మారిపోయే ఈ దినం, లోకంలో ఉందీ కేవలం నువ్వు నేను ఇద్దరం, గడియారం లేని సమయాలు, కొలమానం లేని సరదాలు, అంతా మనకు సొంతాలు' అంటూ చంద్రబోస్ రచించిన ఈ పాటకు వాసుకీ వైభవ్ స్వరాల్ని అందించారు. మెలోడీ ప్రధానంగా ఈ పాట సాగింది. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలబోసిన కథాంశమిదని మేకర్స్ తెలిపారు.



# టాలీవుడ్‌కు శ్రీలీల దూరమవుతోందా? అసలు కారణం ఇదేనా!



ఒకప్పుడు వరుస సినిమాలతో టాలీవుడ్‌లో బిజీగా ఉన్న శ్రీలీల ప్రస్తుతం తెలుగు ప్రాజెక్టుల విషయంలో కాస్త నెమ్మదించినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త తెలుగు సినిమా ఏదీ లేకపోవడంతో, టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయా అనే చర్చ మొదలైంది. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి'తో గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల, ఆ తర్వాత చాలా మంది అగ్ర హీరోల సరసన వరుస అవకాశాలు అందుకుంది. అయితే 'రాబిన్‌హుడ్', 'మాస్ జాతర', 'ఉస్తాద్ భగత్ సింగ్' వంటి సినిమాల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆమె కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే శ్రీలీల పూర్తిగా టాలీవుడ్‌కు దూరమవుతున్నారని చెప్పడం తొందరపాటే. ప్రస్తుతం ఆమె తమిళం, హిందీ చిత్రాలపై ఎక్కువగా దృష్టి పెడుతోంది. తమిళ నటుడు ధనుష్‌తో ఓ తమిళ సినిమాలో నటిస్తుండగా, బాలీవుడ్‌లోనూ కార్తీక్ ఆర్యన్, ఇబ్రహీం అలీ ఖాన్ వంటి హీరోలతో ప్రాజెక్టులు చేస్తోంది. తెలుగులో వరుసగా సినిమాలు చేసిన తర్వాత శ్రీలీల ప్రస్తుతం ప్రాజెక్టుల సంఖ్య కంటే విభిన్నమైన కథలు, మంచి పాత్రల కోసం ఇతర భాషల్లో అవకాశాలపై దృష్టి పెడుతున్నట్లు కనిపిస్తోంది. చాలా కాలంగా వరుసగా కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్‌గా శ్రీలీల కనిపించింది. ఇప్పుడు ఇతర పరిశ్రమల్లో తన పరిధిని విస్తరించుకోవడం ద్వారా కొత్త ఇమేజ్‌ను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# 'రాకా'లో గిరిజన రాణిగా?

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. పురాణ, వేద, వర్తమాన కాలాల్ని అనుసంధానిస్తూ సాగే కథాంశమిదని, పునర్జన్మ, ప్రతీకారం అంశాలు ప్రధానంగా ఉంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో దీపికా పదుకోన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే కథారీత్యా మరో ఇద్దరు నాయికలకు చోటుందని చెబుతున్నారు. బాలీవుడ్ నుంచి వెలువడుతున్న వార్తల్ని బట్టి ఈ సినిమాలో జాన్వీకపూర్, రష్మిక మందన్న కీలక పాత్రల్లో కనిపించబోతున్నారని తెలిసింది. వారి పాత్రల తీరుతెన్నుల గురించి కూడా బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలొస్తున్నాయి. జాన్వీకపూర్ గిరిజన రాణి పాత్రలో కనిపిస్తుందని, 'రాకా' కథా ప్రపంచంలో ఆమె పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని చెబుతున్నారు. ఇక రష్మిక మందన్న పురాణకాలం నాటి రక్షకురాలి పాత్రలో కనిపిస్తుందని సమాచారం. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనా? వీటిలో ఏమైనా వాస్తవం ఉందా? అనే విషయాల్లో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సిందే అంటున్నారు. 'రాకా' షూటింగ్ ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్నది. వచ్చే ఏడాది డిసెంబర్‌లో ఈ సినిమా విడుదలకానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,